# వాస్తవ నేస్తం

తెలుగు దిన పత్రిక

ప్రతి సిరా చుక్కలో - వాస్తవం పక్కా..

News Portal Designing
Epaper Designing &
Web Hosting
Vn Media
+91 8099779988
vntelugudaily@gmail.com

సంపుటి : 3 సంచిక : 62 శనివారం 15 ఫిబ్రవరి 2025 పేజీలు : 8 వెల : 5/-
Published form Adilabad, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda, Medchal Malkajgiri

## ఢిల్లీ సీఎం ఎంపికలో సర్‌ప్రైజింగ్ నిర్ణయం!



- మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ అధికారం కైవసం
- ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో తొందరపాటు పనికి రాదానే భావనలో బీజేపీ
- సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలనుకుంటోంది.
- ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములాను బీజేపీ తెరపైకి తెస్తోంది.



## పెచ్చులు ఊడటం చిన్న విషయం

- ఆ అంశాన్ని అధికారులు చూసుకుంటారు'
- రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కీలక వ్యాఖ్యలు
- విచారణ నివేదిక వచ్చాక అసలు విషయం ఏంటనేది తెలియజేస్తాం.
- పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం

## కేసీఆర్ సర్వే.. కాకిలెక్కల సర్వే

- ప్రధాని మోదీపై సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు
- పుట్టుకతో ప్రధాని మోదీ బీసీ కాదు.. ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ
- సర్టిఫికెట్‌లలో మోదీ బీసీ కానీ మోదీ మనసంతా బీసి వ్యతిరేకి
- జనగణనతో పాటు కులగణన చెయ్యాలి
- కేంద్రం లెక్కలు మా ప్రభుత్వం చేసిన లెక్కలను సరిపోల్చుదాం.
- నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదు, కార్యకర్తగా మిగిలిపోయేందుకు సిద్ధం



హైదరాబాద్

పుట్టుకతో ప్రధాని మోదీ బీసీ కాదని,ఆయన లీగల్లీ కన్వర్టెడ్ బీసీ అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం(ఫిబ్రవరి14) గాంధీభవన్‌లో జరిగిన యూత్ కాంగ్రెస్ సభలో సీఎం రేవంత్ మాట్లాడారు. సర్టిఫికెట్‌లలో మోదీ బీసీ కానీ మోదీ మనసంతా బీసి వ్యతిరేకి. మోదీ తొలిసారి సీఎం అయ్యాకే ఆయన కులాన్ని బీసీల్లో కలిపారు. అన్నీ తెలుసుకునే మోదీ కులంపై మాట్లాడుతున్నా. కేంద్రానికి సవాల్ చేస్తున్నా.. జనగణనతో పాటు కులగణన చెయ్యాలి. కేంద్రం లెక్కలు మా ప్రభుత్వం చేసిన లెక్కలను సరిపోల్చుదాం. కులగణన సర్వేలో పాల్గొనని కేసీఆర్,కేటీఆర్,హరీష్ లను బహిష్కరణ చెయ్యాలి. బహిష్కరణ కోసం మీ సమక్షంలో తీర్మానం చేస్తున్న. ప్రభుత్వ సర్వే తప్పుల తడక అని చెప్పే ప్రయత్నం బీఆర్ఎస్ చేసింది. భారత్ జోడో యాత్రలోనే రాహుల్ గాంధీ స్పష్టం గా కులగణన చేస్తాం అని హామీ ఇచ్చారు. - మిగతా3లో



## ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్

- హెక్సాగ్నల్ సిరామిక్ హీట్ షీల్డ్ టైల్స్‌ను ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ అందజేశారు.
- 2024 అక్టోబర్ 13, స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 5 అని అక్షరాలు ముద్రితమై ఉన్నాయి.
- అంతరిక్షం, సాంకేతిక, ఆవిష్కరణ తదితర అంశాలపై చర్చించాం
- ఎలాన్ మస్క్‌తో సమావేశం మంచిగా జరిగింది
- ఎక్స్ వేదికగా స్పందించిన ప్రధాని మోదీ

## వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే

- కాంగ్రెస్ ఓటమి ఖాయం..
- మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయింది
- పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగింది
- కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది
- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



సంగారెడ్డి

తెలంగాణ మొత్తం కల్వకుంట్ల కుటుంబం చుట్టూ తిరిగేలా పదేళ్ల పరిపాలన చేశారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు రావాలని కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే ఇచ్చిన 420 హామీలు అమలు చేయకుండా పూర్తిగా వైఫల్యం అయిందని విమర్శించారు. పదేళ్ళలో బీఆర్ఎస్ పై వ్యతిరేకత వస్తే కాంగ్రెస్ పార్టీపై పది నెలల్లోనే వ్యతిరేకత పెరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని మండిపడ్డారు. "రాష్ట్రంలో మార్పు రాలేదు.. - మిగతా3లో



## బ్యాంకర్లకు మంత్రి తుమ్మల చురకలు

- సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరుపై ఆగ్రహం
- రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశా

హైదరాబాద్

తీసుకున్న రుణం చెల్లించలేదనే ఒకే ఒక్క కారణంగా సామాన్య రైతుల పట్ల బ్యాంకర్లు వ్యవహరిస్తున్న తీరుపై తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోడకండ మండలం రైతు ఇంటి గేటు తీసుకెళ్లిన బ్యాంకర్ల తీరును ఆయన తప్పు పట్టారు. శుక్రవారం హైదారబాద్‌లో నాబార్డ్ స్టేట్ క్రెడిట్ సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి - మిగతా3లో

## రేవంత్ రెడ్డి చేసిన పరిశోధన పూర్తిగా విఫలం



- అందుకే మోదీ కులంపై చర్చను కోరుతున్నారు
- రేవంత్ రెడ్డి ఆ విషయం మరిచిపోయినట్లున్నారు
- మోదీ కులం వ్యాఖ్యలపై బండి సంజయ్
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ నుండి దారి మళ్లించే ప్రయత్నమని ఆరోపణ
- గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే మోదీ ఓబీసీ జాబితాలో ఉన్నారని స్పష్టీకరణ

హైదరాబాద్

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కులంపై వ్యాఖ్యలు చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల నుండి ప్రజల దృష్టిని మరల్చే ప్రయత్నం చేస్తున్నారని, అందుకే ప్రధాన మంత్రి కులం గురించి రేవంత్ రెడ్డి చర్చిస్తున్నారని ఆయన విమర్శించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. రేవంత్ రెడ్డి చేసిన పరిశోధన పూర్తిగా విఫలమైందని ఎద్దేవా చేశారు. 1994లో గుజరాత్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడే నరేంద్ర మోదీ ఓబీసీ జాబితాలో చేరారని, ఈ విషయాన్ని రేవంత్ రెడ్డి విస్మరించారని - మిగతా3లో



## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు

- 18న రాజీవ్ కుమార్ పదవీవిరమణ
- కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం
- ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం
- సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు.

## ఈ సమ్మర్ చాలా హాట్ గురూ

- రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు వీచే అవకాశం
- రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని అంచనా
- వడగాలులు, అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.



హైదరాబాద్

తెలంగాణకు భారత వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసింది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో, అలాగే రాష్ట్ర వ్యాప్తంగా వడగాలులు వీచే అవకాశముందని పేర్కొంది. రాష్ట్రంలో రాబోయే రోజుల్లో ఉష్ణోగ్రతలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేసింది. వడగాలులు, అత్యధిక ఉష్ణోగ్రతల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.తెలంగాణలో ముందుగానే వేసవి కాలం ప్రారంభమైంది. రాబోయే రోజుల్లో హైదరాబాద్ మహా నగరంలో గరిష్ట ఉష్ణోగ్రతలు 36 నుంచి 38 డిగ్రీలకు చేరుకోవచ్చుని.. అలాగే రాష్ట్రంలోనే పలు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకు చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. రానున్న 24 గంటల్లో నగరంలో ఉష్ణోగ్రతలు పెరగనున్నాయి. గరిష్ట ఉష్ణోగ్రత 33 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రత 20 డిగ్రీ ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. అలాగే రానున్న 48 గంటల్లో గరిష్ట - మిగతా3లో

# ఢిల్లీ సీఎం ఎంపికలో సర్‌ప్రైజింగ్ నిర్ణయం!



దేశ రాజధాని రీజియన్‌లో దాదాపు.. మూడు దశాబ్దాల తర్వాత బీజేపీ అధికారం కైవసం చేసుకుంది. అయితే ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో తొందరపాటు పనికి రాదని భావిస్తోంది. ఇందుకు గత అనుభవాలతో పాటు ప్రస్తుత సామాజిక పరిస్థితులు కారణాలుగా తెలుస్తున్నాయి. ఈ క్రమంలోనే ఓ ప్యాకేజీల సర్‌ప్రైజ్‌లను ఇవ్వబోతుందని సంకేతాలు అందుతున్నాయి. ఢిల్లీకి 1991లో పాక్షిక రాష్ట్ర హోదా దక్కింది. 1993లో జరిగిన ఢిల్లీ తొలి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించింది. అయితే.. ఐదేళ్ల కాలంలో రాజకీయ ఒత్తిళ్లు, ప్రజల అసంతృప్తి నడుమ ముగ్గురు ముఖ్యమంత్రులను(మదన్ లాల్ ఖురానా, షాహిబ్ సింగ్ వర్మ, సుష్మా స్వరాజ్) మార్చాల్సి వచ్చింది. ఆపై అధికారం కోసం మళ్లీ ఇన్నేళ్లు ఎదురు చూడాల్సి వచ్చింది. ఈ తరుణంలో.. సుదీర్ఘ కాలం తర్వాత దక్కిన అధికారాన్ని ఎలాగైనా నిలబెట్టుకోవాలనుకుంటోంది.

**సర్‌ప్రైజ్ తప్పదా?**

ఈ మధ్య గెలిచిన రాష్ట్రాల్లో సీఎం అభ్యర్థుల ఎంపిక విషయంలో బీజేపీ నిర్ణయాలు రాజకీయ వర్గాల అంచనాలను సైతం బోల్తా కొట్టించాయి. మధ్యప్రదేశ్‌కు మోహన్ యాదవ్, రాజస్థాన్‌కు భజన్ లాల్ శర్మ, ఛత్తీస్‌గఢ్‌కు విష్ణుదేవ్ సాయ్‌లను ఎంపిక చేయడమే ఇందుకు నిదర్శనం. ఇందులో.. రాజస్థాన్ విషయంలో ఏకంగా తొలిసారి ఎమ్మెల్యేగా నెగ్గిన భజన్ లాల్‌కు సీఎం పగ్గాలు ఇవ్వడం అప్పట్లో అందరినీ ఆశ్చర్యపరిచింది. దీంతో ఢిల్లీ విషయంలోనూ ఇలాంటి సర్‌ప్రైజ్ నిర్ణయం వెలువడే అవకాశం లేకపోలేదు.

**అదే ఫార్ములా!**

ఢిల్లీ కోసం ఇద్దరు డిప్యూటీ సీఎంల ఫార్ములాను బీజేపీ తెరపైకి తెస్తోంది. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్, ఉత్తర ప్రదేశ్, రాజస్థాన్‌లలో ఇదే పద్ధతిని అవలంభిస్తోంది. అలాగే.. ఢిల్లీని బీజేపీ మినీ ఇండియాగా భావిస్తోంది. బీజేపీ విజయంలో పంజాబీలు, సిక్కులు, పూర్వాంచలీస్, ఉత్తరాఖండీస్, వైశ్యాస్, జాట్.. ఇలా అన్ని వర్గాల ప్రజలు భాగమయ్యారని బీజేపీ భావిస్తోంది. కాబట్టి డిప్యూటీ సీఎంల ఎంపికలోనూ సామాజిక సమీకరణను ప్రముఖంగా పరిగణనలోకి తీసుకోవాలని భావిస్తోంది.

**రేసులో ఎవరంటే..**

ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌ను ఓడించిన పర్వేష్ వర్మ పేరు ఈ రేసులో ప్రముఖంగా వినిపిస్తోంది. ఢిల్లీ బీజేపీ మాజీ ఛీఫ్‌లు విజేందర్ గుప్తా, సతీష్ ఉపాధ్యాయలతో పాటు సీనియర్ నేతలు మంజిదర్ సింగ్ సిర్సా, పవన్ శర్మ, అశిష్ సూద్ మహిళా నేతలు రేఖా గుప్తా, శిఖా రాయ్ పేర్లు ప్రస్తావనకు వస్తున్నాయి. ఇక.. కొత్తగా ఎమ్మెల్యేలుగా నెగ్గిన కర్ణెయిల్ ?సింగ్, రాజ్‌కుమార్ భాటియా పేర్లు కూడా పరిశీలనలో ఉన్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. అలాగే.. హ్యాట్రిక్ ఎంపీ మనోజ్ కుమార్ తివారీ(సింగర్), కేంద్ర మంత్రి హర్ష్ మల్హోత్రా పేరును సైతం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ముఖ్యమంత్రి ఎంపిక విషయంలో జాతీయ నాయకత్వం ఇప్పటికే ఢిల్లీ బీజేపీ వర్గాలతో సంప్రదింపులు జరుపుతోంది. సీఎం రేసుతో పాటు కేబినెట్ కోసం పలువురి పేర్లతో కూడిన జాబితాను పరిశీలిస్తోంది. అవినీతి ప్రభుత్వంగా పేర్కొంటూ ఆప్‌ను బీజేపీ గద్దె దించింది. ఈ క్రమంలో సీఎం అభ్యర్థి విషయంలో కుల సమీకరణాలతో పాటు 'క్లీన్ ఇమేజ్'ను పరిగణనలోకి తీసుకుంటోందని సమాచారం. ప్రస్తుతం బీజేపీ అగ్రనేత, ప్రధాని మోదీ విదేశీ పర్యటనలో ఉ?న్నారు. ఆయన తిరిగి రాగానే బీజేపీ అగ్రనేతలతో సమావేశమై ఈ అంశంపై చర్చించనున్నారు. అలాగే.. సోమ, లేదంటే మంగళవారాల్లో బీజేఎల్పీ సమావేశం జరగనుంది. ఆ భేటీ తర్వాత సీఎం ఎవరనేదానిపై స్పష్టమైన ప్రకటన వెలుడే అవకాశం ఉంది. ఈ నెల 19 లేదంటే 20వ తేదీ ఢిల్లీ నూతన సీఎం ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగే అవకాశాలు ఉన్నాయన్నది తాజా సమాచారం.

# అల్హాబాదియా ఇంటికి తాళం..రిక్త హస్తాలతో పోలీస్ టీమ్‌లు

**ముంబై:** యూట్యూబర్ రణవీర్ అల్హాబాదియా 'ఇండియా గాట్ లాటెంట్'లో చేసిన వ్యాఖ్యల వివాదం ముదురుతోంది. దర్యాప్తులో భాగంగా ముంబై, అసోం పోలీసులు శుక్రవారంనాడు అతని నివాసానికి వెళ్లారు. అయితే అతని ఇంటికి తాళం వేసి ఉన్నట్టు పోలీసు అధికారి ఒకరు తెలిపారు. "వర్సోవాలోని అల్హాబాదియా ఫ్లాట్‌కు ముంబై, అసోం పోలీస్ బృందాలు ఈరోజు ఉదయం వెళ్లాయి. తాళం వేసి ఉండటంతో రెండు టీమ్‌లు ఖర్ పోలీస్ స్టేషన్‌కు వెనుదిరిగి వచ్చేశాయి" అని పోలీసులు తెలిపారు. గురువారంనాడు ఖర్ పోలీస్ స్టేషన్ ముందు హాజరుకావాలని సమన్లు పంపినప్పటికీ ఆయన గైర్హాజర్ అయ్యారని, దీంతో శుక్రవారంనాడు హాజరుకావాలని రెండోసారి సమన్లు పంపామని చెప్పారు. తన నివాసంలోనే స్టేట్‌మెంట్ రికార్డు చేయాలని అల్హాబాదియా కోరారని, అయితే ఆయన అభ్యర్థనను నిరాకరించినట్టు తెలిపారు. 'ఇండియా గాట్ లాటెంట్'లో అశ్లీలాన్ని ప్రమోట్ చేస్తూ డిస్కషన్లు జరుగుతున్నాయంటూ అల్హాబాదియా సహా పలువురిపై



గౌహతి పోలీస్ స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదైనట్టు అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఫిబ్రవరి 11న తెలిపారు. బీఎన్ఎస్, ఐటీ యాక్ట్, ఇండీసెంట్ రిప్రజెంటేషన్ ఆఫ్ ఉమన్ (ప్రొహిబిషన్) యాక్ట్ 1986లోని వివిధ సెక్షన్లత సహా సైబర్ పీసీ కేసును గౌహతి క్రైమ్ బ్రాంచ్ పోలీసులు నమోదు చేసినట్టు చెప్పారు. దర్యాప్తులో భాగంగా అసోం పోలీసుల బృందం బుధవారం ముంబై వచ్చింది. ఖర్ పోలీస్ స్టేషన్‌కు వెళ్లి సీనియర్ పోలీసు అధికారులను కలుసుకుంది. కాగా, మహారాష్ట్ర సైబర్ సైతం ఈ కేసుకు సంబంధించి సుమారు 50 మంది స్టేట్‌మెంట్లను రికార్డు చేసింది. వీరిలో 'ఇండియా గాట్ లాటెంట్' షోకు హాజరైన పలువురు ఉన్నారు. అపూర్వ ముఖిజ అలియాస్ రెబల్ కిడ్, రణవీర్ అల్హాబాదియా మేనేజర్, నటుడు రఘురామ్ సహా ఏడుగురి వాంగ్మూలాన్ని ముంబై పోలీసులు రికార్డు చేశారు. వివాదంపై ఇప్పటికే అల్హాబాదియా క్షమాపణలు తెలిపారు. తన వ్యాఖ్యలు అనుచితంగా ఉన్నాయని ఒప్పుకున్నారు. అందులో అందులో ఎలాంటి హాస్యం లేదని, తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకోవడం లేదని అన్నారు. తాను మరింత మెరుగ్గా పనిచేయాల్సిన అవసరాన్ని ఈ అనుభవం నేర్పిందని చెప్పారు. తనను క్షమించాలని వేడుకున్నారు. ఈ క్రమంలోనే తనపై వివిధ రాష్ట్రాల్లో ఎఫ్ఐఅర్‌లు నమోదైనందున వాటన్నింటినీ క్లబ్ చేయాలని కోరుతూ అల్హాబాదియా సుప్రీంకోర్టును శుక్రవారంనాడు ఆశ్రయించారు.

# గవర్నర్ పాలన వెనుక బీజేపీ వ్యూహం

**ఇంపాల్ :** కుకి, మైతేయి వర్గాల మధ్య తీవ్రస్థాయిలో గొడవలు జరుగుతున్నాయి. ఈ రెండు వర్గాలు ఘర్షణ పడుతున్న నేపథ్యంలో వందలాది మంది చనిపోయారు. కోట్ల రూపాయల ఆస్తి నష్టం వాటిల్లింది.. కేంద్ర బలగాలు అక్కడ పహారా కాస్తున్నప్పటికీ శాంతిభద్రతలు ఇంకా అదుపులోకి రాలేదు.. దీంతోపాటు మణిపూర్ రాష్ట్రానికి మొన్నటిదాకా ముఖ్యమంత్రిగా పనిచేసిన బీరేన్ సింగఓ వర్గానికి కొమ్ముకొస్తున్నారని అక్కడి ప్రజలు ఆరోపిస్తున్నారు. భారతీయ జనతా పార్టీ చెందిన ఎమ్మెల్యేలు కూడా అదే పల్లవి అందుకున్నారు. ఒకవేళ విశ్వాస పరీక్ష జరిగితే ఎమ్మెల్యేలు విప్ ను సైతం ధిక్కరించే ప్రమాదం ఉండడంతో.. బిజెపి అధిష్టానం రంగంలోకి దిగింది. దీంతో బీరేన్ సింగ్ రాజీనామా చేయక తప్పలేదు. ఇటీవల ఆయన తన రాజీనామా పత్రాన్ని గవర్నర్ కు అందజేశారు. దానికంటే ముందు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తో ఆయన భేటీ అయ్యారు. అమిత్ షా సూచనలతోనే బీరెన్ సింగ్ రాజీనామా చేసినట్టు తెలుస్తోంది.. విశ్వాస పరీక్ష పెట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసిన ఒకరోజు ముందుగానే.. బీరెన్ సింగ్ ఈ నిర్ణయం తీసుకోవడంతో మణిపూర్ రాజకీయాలలో అనూహ్య మార్పు చోటు చేసుకుంది. ఈ క్రమంలో తదుపరి సీఎం ఎవరు అనే విషయంపై సందిగ్ధత ఏర్పడింది. అయితే కొత్త ముఖ్యమంత్రిని నియమిస్తారని.. మణిపూర్ రాష్ట్రంలో నెలకొన్న అల్లకల్లోల పరిస్థితులను బిజెపి అధిష్టానం చక్క దిద్దుతుందని అందరూ భావించారు. కానీ గురువారం రాత్రి కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది.

మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మణిపూర్ ముఖ్యమంత్రి ఇటీవల రాజీనామా చేసిన నేపథ్యంలో.. ఆ రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడడానికి కేంద్రం ఈ నిర్ణయం



తీసుకుంది. వాస్తవానికి 2023 నుంచి మణిపూర్ రాష్ట్రంలో ఘర్షణలు తీవ్రస్థాయిలో జరుగుతున్నాయి. మైతేయి, కుకీ వర్గాలు హోరాహోరీగా ఘర్షణ పడుతున్నాయి. అంతకంతకు హింస పెరుగుతున్న నేపథ్యంలో.. రెండు వర్గాల వారు చనిపోతున్న నేపథ్యంలో.. కేంద్రం రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రపతి పరిపాలన విధించాలని గతంలోనే కాంగ్రెస్ డిమాండ్ చేసింది. విపక్షాలు కూడా పార్లమెంటు వేదికగా కేంద్ర ప్రభుత్వాన్ని ఇదే విషయంపై నిలదీశాయి. అయితే ఇన్ని రోజులకు కేంద్రం మణిపూర్ ప్రాంతంలో రాష్ట్రపతి పరిపాలన విధిస్తూ నిర్ణయం తీసుకుంది. దీంతో ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వం తీరును స్వాగతిస్తున్నాయి. ఇప్పటికైనా జన బాహుళ్య కోణంలో ఆలోచించారని.. ఇదే ఆలోచన ముందే చేసి ఉంటే మణిపూర్ అలా మండిపోయేది కాదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా ఈశాన్య రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయాలని ప్రతిపక్షాలు విజ్ఞప్తి చేస్తున్నాయి

## అమెరికా నుంచి భారత్‌కు అక్రమ వలస దారులు..

## ఈ సారి ఎంతమందంటే?

**వాషింగ్టన్ :** అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే కార్యక్రమం అమెరికా నిర్విరామంగా కొనసాగిస్తోంది. ఇటీవల కొందరు భారతీయులను పంపించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో మరో రెండు విమానాల్లో అక్రమ వలసదారుల్ని భారత్‌కు పంపనున్నట్లు సమాచారం. వీరందరూ ఫిబ్రవరి 15న అమృత్‌సర్‌కి రానున్నట్లు తెలుస్తోంది. . అమెరికాలో భారత అక్రమ వలసదారుల్ని గుర్తించింది. ఫిబ్రవరి 5న 104 మంది వలసదారుల్ని అమెరికా సైనిక విమానం అమృత్‌సర్‌కు తరలించింది. అక్రమ వలసదారుల అంశంపై విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ స్పందించారు. అమెరికాలో 487 మంది అక్రమ భారత వలసదారుల్ని గుర్తించింది. వారిని స్వదేశానికి తరలించేందుకు ఆదేశాలు జారీ అయ్యాయని తెలిపారు. ఇందులో భాగంగా ట్రంప్ ప్రభుత్వం మరింత మందిని భారత్‌కు పంపనుంది. ల మరోవైపు, అక్రమ వలసదారులను తీసుకొచ్చే విమానాలను అమృత్‌సర్‌లో దించడం విమర్శలు దారితీస్తోంది. పంజాబ్ ఆర్థిక మంత్రి హర్పాల్ చీమా కేంద్రంపై విమర్శలు గుప్పించారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా పంజాబ్‌ను లక్ష్యంగా చేసుకుంటోందని ఆరోపించారు.

అమెరికాలో అక్రమ వలసలపై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

అక్రమ వలసదారుల్ని తరలిస్తున్న విమానాలు అమృత్‌సర్‌లో దించడం ద్వారా కేంద్రం పంజాబ్‌ను అప్రతిష్టపాలు చేయాలనుకుంటోంది. హర్యానా లేదంటే గుజరాత్‌లో ఎందుకు దించకూడదు? అని ప్రశ్నించారు.

## ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ గిఫ్ట్



**వాషింగ్టన్ :** అమెరికా పర్యటనలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ పలువురు ప్రముఖులతో సమావేశమవుతోన్నారు. అందులోభాగంగా వాషింగ్టన్‌లోని బ్లెయిర్ హౌస్‌లో ప్రధాని నరేంద్ర మోదీతో టెస్లా, స్పేస్ ఎక్స్ సీఈవో ఎలాన్ మస్క్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ ప్రత్యేక గిఫ్ట్ ఇచ్చారు. హెక్సాగ్నల్ సిరామిక్ హీట్ షీల్డ్ టైల్స్‌ను ప్రధాని మోదీకి ఎలాన్ మస్క్ అందజేశారు. దీనిపై 2024 అక్టోబర్ 13, స్టార్‌షిప్ ఫ్లైట్ టెస్ట్ 5 అని అక్షరాలు ముద్రితమై ఉన్నాయి. ఈ సమావేశానికి ఎలాన్ మస్క్ తన భాగస్వామి షివోన్ జిలిస్ తోపాటు తన ముగ్గురు పిల్లల కలిసి వచ్చారు. ఈ సందర్భంగా ఎలాన్ మస్క్ పిల్లలకు సైతం ప్రధాని మోదీ బహుమతిగా నోబెల్ పురస్కార గ్రహీత రవీంద్రనాథ్ ఠాగూర్ రచించిన ది క్రిసెంట్ మూన్, ఆర్కే నారాయణ్ రచించిన పుస్తకాలతోపాటు విష్ణు శర్మ రచించిన పంచతంత్రం పుస్తకాలు అందజేశారు. అందుకు సంబంధించిన ఫొటోలను ప్రధాని నరేంద్ర మోదీ షేర్ చేశారు. అవీ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ట్రంప్ ప్రభుత్వంలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియన్సీ వ్యవహారాలను మస్క్ పర్యవేక్షిస్తున్న సంగతి తెలిసిందే. అలాగే ఈ భేటీ అనంతరం ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ స్పందించారు. ఎలాన్ మస్క్‌తో సమావేశం మంచిగా జరిగిందన్నారు. ఈ సమావేశంలో అంతరిక్షం, సాంకేతిక, ఆవిష్కరణ తదితర అంశాలపై చర్చించామని తెలిపారు. సంస్కరణల దిశగా భారత్ చేస్తున్న ప్రయత్నాలు, కనీస ప్రభుత్వం – గరిష్ట పాలనతోపాటు వివిధ అంశాలపై మస్క్‌తో తాను మాట్లాడినట్లు ప్రధాని మోదీ తన పోస్ట్‌లో వివరించారు.

## కొత్త సీఈసీ ఎంపికకు కసరత్తు..

**న్యూఢిల్లీ:** ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఈనెల 18న రిటైర్ అవుతుడటంతో కొత్త సీఈసీ ఎంపిక ప్రక్రియ త్వరలోనే ప్రారంభం కానుంది. ఈనెల 17న సెలక్షన్ కమిటీ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ కమిటీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్, లోక్‌సభలో విపక్ష నేత హోదాలో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ ఉన్నారు. సీఈసీ, ఈసీ ఎంపికకు సంబందించిన కొత్త చట్టానికి వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టడానికి ఒకరోజు ముందు సీఈసీ ఎంపిక ప్రక్రియ ప్రారంభమవుతుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఈసీగా 2022 మేలో రాజీవ్ కుమార్ నియమితులయ్యారు. గత ఏప్రిల్-జూన్‌లో జరిగిన కీలకమైన లోక్‌సభ ఎన్నికలు, దశాబ్దం తరువాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు ఆయన ఆధ్వర్యంలోనే జరిగాయి. 2022లో రాష్ట్రపతి ఎన్నికల నిర్వహణ, కర్ణాటక, తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికలను సైతం నిర్వహించారు. చివరిసారిగా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను ఇటీవల నిర్వహించారు. రాజీవ్ కుమార్ తన పదవీకాలంలో ప్రతిపక్షాల నుంచి.. ప్రధానంగా కాంగ్రెస్ నుంచి ఫిర్యాదులు ఎదుర్కొన్నారు. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల విషయంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని విపక్షాలు ఆరోపించాయి. ఈవీఎంల వినియోగాన్ని నిలదీశాయి. లైవ్ ఓటింగ్ ట్రెండ్స్ పబ్లిష్ చేయడంలో ఈసీ తీవ్ర జాప్యం చేసిందంటూ హర్యానా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ విమర్శలు గుప్పించింది. ఎలక్షన్ కమిషన్ పూర్తిగా బీజేపీకి లొంగిపోయిందని ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు ముందు ఆప్ తీవ్ర ఆరోపణలు చేసింది. ఈ ఆరోపణలను సీఈసీ స్వయంగా తిప్పికొట్టారు. ఈవీఎంలను ఎవరూ హ్యాక్ చేయలేరని, ఈసీ నిష్పాక్షికతను ఎవరూ వేలెత్తిచూపలేరని అన్నారు. రాజీవ్ కుమార్ ఇటీవల తన రిటైర్మెంట్ ప్లాన్స్ వివరిస్తూ, పదవి విరమణ అనంతరం హిమాలయాలకు వెళ్లి కొన్ని నెలలు అక్కడే ఉంటానని చెప్పారు. ఏకాంతం, స్వీయ అధ్యయనం కోసం తనకు కొంత సమయం కావాలని, ఇందుకోసం దూరంగా వెళ్తానని, అనవసర అంశాల నుంచి పూర్తి విముక్తి పొందుతానని చెప్పారు.

**వరుస ఎన్నికలు..**

కాగా, ఈ ఏడాది ద్వితీయార్థంలో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగాల్సి ఉండగా, వచ్చే ఏడాది బెంగాల్, తమిళనాడు, అసోం, కేరళ ఎన్నికలు జరగాల్సి ఉన్నాయి. దీంతో కొత్త సీఈసీ ఎంపిక మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.


## విమానంలో సీటు వివాదం..

## డీఎంకే ఎంపీ-అన్నామలై

**చెన్నై:** తమిళనాడులో ఎయిర్‌ఇండియా విమానంలో సీటుపై రాజకీయం వేడెక్కింది. విమాన సీటు విషయంలో డీఎంకే,బీజేపీ మధ్య విమర్శల బాణాలు దూసుకెళ్లాయి. డీఎంకే ఎంపీ తంగపాండియన్ ఢిల్లీ నుంచి ఎయిర్‌ఇండియా విమానంలో చెన్నై రావాల్సి ఉంది. అయితే ఎయిర్ ఇండియా వారు ఆమె బిజినెస్ క్లాసు సీటును రద్దు చేసి ఎకానమి సీటు కేటాయించారు. ఈ వ్యవహారంపై ఎంపీ తంగపాండియన్ ఎక్స్(ట్విటర్)లో ఒక పోస్టు పెట్టారు. ఒక ఎంపీకే విమానంలో ఇలాంటి పరిస్థితి ఎదురైతే సామాన్యుల పరిస్థితేంటని ప్రశ్నించారు. తన విమాన టికెట్ తరగతిని ఎలా తగ్గిస్తారని ట్వీట్‌లో నిలదీశారు. దీనికి తమిళనాడు బీజేపీ నేత అన్నామలై స్పందించారు. ఎంపీ తంగపాండియన్‌కు అలా జరగాల్సింది కాదని అంటూనే ఆమెపై విమర్శలు గుప్పించారు. కేవలం విమానంలో టికెట్ తరగతిని తగ్గిస్తేనే ఇంత బాధపడుతున్నారు..డీఎంకే పాలనలో ప్రజల స్థాయి తగ్గిపోయిందని గుర్తుచేశారు. ఒక ఎంపీని నా పరిస్థితే ఇలా ఉంటే అని మాట్లాడడం మీ అధికార దర్పాన్ని, సంపన్న వర్గాల మనస్తత్వాన్ని సూచిస్తోందని మరో 'ఎక్స్' పోస్టులో ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## తలపతి విజయ్‌కి

## భద్రత పెంచిన కేంద్ర ప్రభుత్వం!



తమిళ స్టార్ నటుడు, ఇటీవలె రాజకీయాల్లోకి ఎంట్రీ ఇచ్చిన తలపతి విజయ్‌కి కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక భద్రత కల్పిస్తూ ఆదేశలు జారీ చేసింది. విజయ్‌కి వై కేటగిరీ సెక్యురిటీని కేటాయించింది. ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో మొత్తం 8 మంది ఉండనున్నారు. గతేడాది తమిళగ వెంట్రీ కళగం పేరుతో రాజకీయ పార్టీ పెట్టిన విజయ్.. ఇటీవలె జనంలోకి రావడం మొదలుపెట్టారు. దీంతో విజయ్‌కి భద్రత కల్పించింది కేంద్ర ప్రభుత్వం. తమిళనాడులో వై కేటగిరీ సెక్యూరిటీ కేవలం విజయ్‌కి మాత్రమే ఉండటం గమనార్హం. అయితే ఈ వై కేటగిరీ సెక్యూరిటీలో ఒకరిద్దరు ఎన్ఎస్‌జీ (నేషనల్ సెక్యూరిటీ గార్డ్) కమాండోస్ ఉంటారు. మిగతా వాళ్లు పోలీస్ అధికారులు ఉంటారు. ఈ సెక్యూరిటీ సాధారణంగా ప్రాణహాని ఉన్న ప్రముఖ వ్యక్తులకు కల్పిస్తారు.

ఎన్ని రకాల సెక్యూరిటీస్ ఉంటాయి..?

కేంద్రం కల్పించే ప్రత్యేక భద్రతలో మొత్తం నాలుగు రకాలు ఉంటాయి. అవి ఎక్స్, వై, జెడ్, జెడ్ ప్లస్ గా విభజిస్తారు. వ్యక్తుల హోదా, వారికి ఉండే త్రెట్స్ ఆధారంగా ఈ నాలుగు రకాల సెక్యూరిటీలో ఒకదాన్ని కేటాయిస్తారు. దీని కోసం కేంద్ర ప్రభుత్వం భారీగా ఖర్చు పెడుతుంది. కాగా, ఈ నాలుగు కేటగిరీల్లో ఎక్స్ కేటగిరీ బేసిక్ లెవల్. ఇందులో ఇద్దరు సాయుధ సివిల్ పోలీసులు ఉంటారు. 8 గంటల డ్యూటీ రూల్‌తో మొత్తం ఆరుగురు షిఫ్ట్‌ల వారిగా సెక్యూరిటీ ఇస్తారు. ఇక వై గురించి ఆల్రెడీ పైన చెప్పుకున్నాం. వై తర్వాత జెడ్ కేటగిరీ వస్తుంది. ఇందులో మొత్తం 22 మంది ఉంటారు. వీరిలో 4 నుంచి 5 మంది ఎన్ఎస్‌జీ కంమాడోలు ఉంటారు.

# కేసీఆర్ సర్వే..కాకిలెక్కల సర్వే.

-మొదటిపేజీ తరువాయి

దేశంలో ఉన్న అన్ని జాతులకు వారి ఫలాలు అందాలని రాహుల్ గాంధీ ఆకాంక్షించారు.డోర్ టు డోర్ వెళ్లిన సిబ్బంది ముందే డేటా ఎంట్రీ చేశాం. కేసీఆర్ సర్వే..కాకిలెక్కల సర్వే. తెలంగాణ సమాజంలో తిరిగే హక్కే కేసీఆర్, కేటీఆర్,సంతోష్ రావ్ లకు లేదు. సమగ్ర కుటుంబ సర్వే లెక్కలు కేసీఆర్ ఇచ్చి ఉంటే మాట్లాడే హక్కు ఉండేది.కులగణన సర్వేలో డేటా ఇవ్వని లిస్టులో ముందు వరుసలో కేసీఆర్ కేటీఆర్,సంతోష్ రావ్ గ్యాంబ్లింగ్ శ్రీనివాస్‌లు ఉన్నారు.కేసీఆర్ లెక్క తేలితే..వార్డు మెంబర్ పదవి కూడా ఆ కుటుంబానికి రాదు

గొప్పగొప్ప నేతలు యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చినవాళ్లే. చంద్రబాబు,కేసీఆర్ కూడా యూత్ కాంగ్రెస్ నుంచి వచ్చిన వారే. యూత్ కాంగ్రెస్ శక్తి ఏంటో మాకు తెలుసు. అనిల్‌యాదవ్,బల్మూరి వెంకట్ సేవలను గుర్తించి వారికి పదవులు ఇచ్చాం. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదే 55వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశాం.

డబ్బుతో రాజకీయాలు సాధ్యం కాదు. వచ్చే ఎన్నికల్లో ప్రజల్లో ఉన్నవారికే టికెట్లిస్తాం. ఢిల్లీ నుంచి కాదు గల్లీ నుంచి వారికే పదవులు వస్తాయి. పదేళ్లు కేసీఆర్ తప్పుడు హామీలిచ్చి ప్రజలను మోసం చేశారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు అని చెప్పి కేసీఆర్ అబద్ధాలు చెప్పాడు.

లిక్కర్ కేసు ద్వారా కేసీఆర్, కేజ్రీవాల్‌ను ఓడగొట్టిన కవిత ఇప్పుడు మాట్లాడుతోంది. కేసీఆర్‌నే గట్టిగా ఓడగొట్టాం నువ్వొచ్చి చేసేదేముంది. కేసీఆర్ గట్టిగా కొడతా అంటున్నాడు. కొట్టాలనుకుంటే నీ కొడుకు కేటీఆర్‌ను పిచ్చిపిచ్చిగా కొట్టు. ఢిల్లీ ఎన్నికల్లో కేజ్రీవాల్‌ను



ఓడగొట్టినందుకు నీ అల్లుడిని కొట్టు. డబ్బుతో గెలవాలనుకుంటే కేసీఆరే గెలిచేవాడు. కేసీఆర్,కేటీఆర్, కవిత దగ్గర వేల కోట్లున్నాయి

ప్రభుత్వ పథకాలను యూత్ కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలి.ప్రజలకు అండగా ఉన్నవారికి మాత్రమే పదవులు ఇస్తాం.సామాన్యులకు పార్టీ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చింది. కష్టపడి పనిచేసిన వారికి తప్పకుండా అవకాశాలు కల్పిస్తాం. డబ్బుతో ఎన్నికల్లో గెలవడం సాధ్యం కాదు'అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదు, కార్యకర్తగా మిగిలిపోయేందుకు సిద్ధం**

నేను ఆఖరి 'రెడ్డి' ముఖ్యమంత్రిని అయినా ఫర్వాలేదని, కానీ తమ నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టేందుకు క్రమశిక్షణ కలిగిన ముఖ్యమంత్రిగా బాధ్యతను తీసుకున్నానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కుల గణన సందర్భంగా కులాల లెక్కలను పక్కాగా తేల్చామని, మా నాయకుడి ఆదర్శాన్ని నిలబెట్టేందుకు నేను కార్యకర్తగా మిగిలేందుకు కూడా సిద్ధమేనని వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో నిర్వహించిన కుల గణన, ఎస్సీ వర్గీకరణపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌లో ముఖ్యమంత్రి మాట్లాడుతూ, నా కోసమో, నా పదవి కోసమో కుల గణన చేయలేదన్నారు. కులాల లెక్కలను పక్కాగా తేల్చామని ఆయన అన్నారు. ఇదీ తన నిబద్ధత అన్నారు. కొందరు ఆరోపిస్తున్నట్లుగా కుల గణనలో ఎలాంటి పొరపాటు జరగలేదన్నారు. కుల గణన సర్వేను తప్పుబడితే బీసీలు శాశ్వతంగా నష్టపోతారని ఆందోళన వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా కుల గణన జరగాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీని తమ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ పార్లమెంటులో నిలదీశారని ఆయన అన్నారు. కుల గణన సర్వే జరగకూడదని మోదీ, కేసీఆర్ కలిసి కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోదీ పుట్టుకతో బీసీ కులస్థుడు కాదని, ఆయన ముఖ్యమంత్రి అయ్యాక గుజరాత్‌లో తన కులాన్ని బీసీలోకి తీసుకువచ్చారని ఆయన అన్నారు. మోదీ పేరుకే బీసీ అని, వ్యక్తిత్వం మాత్రం అగ్ర కులమే అని విమర్శించారు.ల కుల గణన జరిగితే చట్ట ప్రకారం రిజర్వేషన్లు సాధించుకోవచ్చని అన్నారు. అధికారిక లెక్కలు ఉంటే బీసీల రిజర్వేషన్లు పెంచాలని సుప్రీంకోర్టు కూడా చెప్పవచ్చని అన్నారు. కుల గణన సర్వే రెండో విడత అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావు ఇళ్ల ముందు మేలుకొలుపు డప్పు కొట్టాలని బీసీ సంఘాలకు పిలుపునిచ్చారు. సర్వేలో పాల్గొనకపోతే సామాజిక బహిష్కరణే శిక్ష అన్నారు.

# ఈ సమ్మర్ చాలా హాట్ గురూ

-మొదటిపేజీ తరువాయి

ఉష్ణోగ్రతలు 34 డిగ్రీలు, కనిష్ట ఉష్ణోగ్రతలు 21 డిగ్రీలు ఉండొచ్చని తెలిపింది.రాబోయే ఏడు రోజుల్లో హైదరాబాద్ లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 36 డిగ్రీలకు చేరే అవకాశం ఉందని పేర్కొంది. 2017 లో వీచిన భారీ వడగాలులు వచ్చే మార్చి, ఏప్రిల్ నెలల్లో వీయొచ్చని వాతావరణ శాఖ హెచ్చరించింది. 2017లో తెలంగాణలో రికార్డు స్థాయిలో 47 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అప్పుడు 23 రోజుల పాటు వడగాలులు వీచాయి. కాబట్టి ప్రజలు ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు.తీవ్రమైన వడగాలులు, ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని తగు జాగ్రత్తలు, సూచనలు పాటించాలని వైద్యులు చెబుతున్నారు.హైడ్రేటెడ్ గా ఉండడానికి పుష్కలంగా నీరు తాగాలి.ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అవసరమైతేనే బయటకు రావాలి.భారీ వడగాలులు, ఉష్ణోగ్రతల నుంచి బయటపడడానికి తేలికైన తెలుపు రంగు దుస్తులను ధరించాలి. పిల్లలు, వృద్ధులు బయటకు రాకుండా ఉంటే మంచిది.ఈ ఏడాది భారత రుతుపవనాలపై ఎల్ నినో ప్రభావం పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారి టీ. బాలాజీ పేర్కొన్నారు. అయితే హిందూ మహాసముద్రం డైపోల్ అండ్ మాడెన్ జూలియన్ ఆసిలేషన్ వంటి అంశాలు భారీ ఉష్ణోగ్రతలు కారణమయ్యే అవకాశం ఉండొచ్చు.హైదరాబాద్ ఏయిర్ క్వాలిటి ఇండెక్స్ 160 వద్ద ఉంటుంది. అయితే ఇది శ్వాసకోశ సమస్యలు ఉన్న వారికి ప్రాణానికే ముప్పు కలిగే అవకాశం ఉంది. ఉష్ణోగ్రతల ఎక్కువగా ఉన్న సమయంలో ఇంట్లో నుంచి బయటకు వెళ్లొద్దని అధికారులు సూచిస్తున్నారు. ఫిబ్రవరి నెలలోనే



ఎండలు దంచికొడుతున్నాయి. ప్రజలు ఉక్కపోతకు లోనవుతున్నారు. ఉదయం 9 గంటలకే ఎండలు దంచికొడుతుండడంతో నగర వాసులు ఇబ్బందులు పడుతున్నారు.ఇప్పటి నుంచి ఏప్రిల్ 15 వరకు సాధారణం కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదు అయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. మార్చి నెల మధ్యలో వరకు 37 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఏప్రిల్ చివర్లో ప్రజలకు ఎండలు, ఉక్కపోత నుంచి కాస్త ఉపశమనం పొందే అవకాశం ఉందని వివరించింది.రాబోయే రోజుల్లో హైదరాబాద్ లో భారీ ఉష్ణోగ్రతలు, వడగాలులు వీచే అవకాశం ఉన్నందున నగర వాసులు వాతావరణ శాఖ సూచనలు పాటించడం ముఖ్యం. ఎప్పటికప్పుడు అవసరమైన జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా.. ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అధికారులు చెబుతున్నారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలని సూచిస్తున్నారు. వృద్ధులు ఇంటికే పరిమితమైన మంచిదని చెబుతున్నారు. వాతావరణ శాఖ అధికారులు సూచనలు పాటిస్తే ఆరోగ్యంగా ఉండొచ్చు.

# అప్పుడే సెక్రటేరియెట్‌లో లీకులా...

**హైదరాబాద్ :** తెలంగాణ పరిపాలనా యంత్రాంగం మొత్తం కొలువుదీరే రాష్ట్ర సచివాలయం భవనాలు పెచ్చులూడిన ఘటన పై రాష్ట్ర ప్రభుత్వం సీరియస్ అయ్యింది. సచివాలయం మూడో అంతస్తు నుంచి ఎదురు వైపున ఉండే డిజైన్ లోని ఓ భాగం ఊడిపోయింది. ఆ సమయంలో సీఎం రేవంత్ రెడ్డి సహా ఇతర మంత్రులు సచివాలయంలోనే ఉన్నారు. ఈ ఘటనలో సెక్రటేరియట్ పార్కింగ్ స్థలంలో ఉంచిన రామగుండం మార్కెట్ కమిటీ చైర్మన్ కారుపై పెచ్చులు పడడంతో.. కారు పై భాగం దెబ్బతింది.ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పిందని అంతా ఊపిరి పీల్చుకున్నారు. అయితే.. నిర్మాణం పూర్తయ్యి రెండేళు కూడా పూర్తవకుండానే ఇలాంటి ఘటనలు జరగడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది. దాంతో.. రాష్ట్ర ఉన్నతాధికారులు సైతం ఈ ఘటన పై దర్యాప్తు ప్రారంభించారు.దాదాపు రూ.1200 కోట్లతో నిర్మించిన భవనం. దేశంలోనే అత్యంత పేరున్న సంస్థ నిర్మించిందని ప్రచారం. నిర్మాణంలో ఎక్కడా రాజీ పడలేదంటూ ప్రభుత్వాలు ఊదరగొట్టేశాయి. తీరా.. రెండేళ్లు కూడా గడవక ముందే పెచ్చులూడుతూ.. నిర్మాణంలోని లోపాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. దీంతో.. ప్రభుత్వ అధికారులతో పాటు పాలకులు సైతం ఆశ్చర్యపోతున్నారు. తాజాగా పెచ్చులూడిన ఘటన పై సెక్రటేరియట్ బిల్డింగ్ ఇంజనీర్లపై ఆర్ అండ్ బి ప్రిన్సిపల్ సెక్రటరీ వికాస్ రాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయం రైలింగ్ పట్టి కూలిపోయి 24 గంటలైనా ఘటనపై అధికారులు నివేదిక ఇవ్వకపోవడంపై సీరియస్ అయ్యారు. 24 గంటల్లోగా తనకు ఈ ఘటన పై పూర్తి నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

గతంలోని బిల్డింగ్ లను పూర్తిగా నేలమట్టం చేసి 28 ఎకరాల సువిశాల ప్రాంగణంలో నూతన సచివాలయం



భవనాన్ని నాటి బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించింది. 265 అడుగుల ఎత్తుతో నిర్మించిన ఈ బిల్డింగ్ ను దేశంలోని అత్యంత ఎత్తైన సచివాలయ భవనాల్లో ఒకటిగా గుర్తించారు. 2019 జూన్ 27న అప్పటి సీఎం కేసీఆర్ భూమిపూజ చేసి నిర్మాణాన్ని ప్రారంభించగా.. 2023 ఏప్రిల్ 30న ప్రారంభోత్సవం చేశారు. ఈ బిల్డింగ్ నిర్మాణ బాధ్యతల్ని షాపూర్ జీ పల్లోంజీ గ్రూప్ సంస్థకు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. కాగా.. దీని నిర్మాణం కోసం ఏకంగా రూ.1,200 కోట్లు ఖర్చు చేశారు. ఇంతా చేసిన తర్వాత.. రెండేళ్లు కూడా గడవక ముందే.. బిల్డింగ్ గోడలు చాలా వరకు పగుళ్లు కనిపిస్తున్నాయి. పిల్లర్ల పక్కన పొడవైన చీలికలు కనిపిస్తుండంతో.. బిల్డింగ్ నాణ్యతపై సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. దీంతో.. రాష్ట్ర సచివాలయ బిల్డింగ్ నిర్మాణంలో లోపాలు, ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో పూర్తి వివరాలతో రిపోర్ట్ ఇవ్వాలని బిల్డింగ్ ఇంజనీర్లకు ఆర్ అండ్ బీ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాలు జారీ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం మొత్తం పాలన నిర్వహించే నిర్మాణంలో నాణ్యతా లోపాలపై నిర్మాణ సంస్థ షాపూర్ జీ పలోంజి కంపెనీ ప్రతినిధులపై మంత్రి కోమటి రెడ్డి ఆగ్రహం చేశారు. భవనం రెయిలింగ్ కూలిన విషయంలో సంస్థ తరఫున వివరణ ఇచ్చేందుకు సంస్థ ప్రతినిధులు మంత్రిని కలవగా.. కోమటి రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ కేంద్ర స్థానమైన భవనాన్నే ఇలా కడితే మిగతా వాటి పరిస్థితి ఏంటి అని ప్రశ్నించారు. ఏది ఏమైనా నాణ్యతా లోపాలు ఉంటే.. సదరు సంస్థ చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలిపారు.

**లోపాలను సమీక్షిస్తున్నాం**

ఘటనపై షాపూర్ జి పల్లోంజి నిర్మాణ సంస్థ స్పందించింది. రెగ్యులర్ డిపార్ట్‌మెంట్ వర్క్‌లో భాగంగా కేబుల్, లైటింగ్ కోసం పనులు చేస్తున్నారని వివరించింది. ఇది నిర్మాణ లోపం వల్ల జరిగింది కాదని స్పష్టం చేసింది. ఊడి పడింది కాంక్రీట్ వర్క్ కాదు.. స్ట్రక్చర్‌కు ఎలాంటి ప్రాబ్లం లేదని వివరించింది. ఊడి పడింది జీఆర్సీ ఫ్రేమ్ అని నిర్మాణ సంస్థ స్పష్టం చేసిందిఇటీవల లైటింగ్ కోసం, కొత్త కేబుల్స్ కోసం జీఆర్సీ డ్రిల్ చేస్తున్నారని పల్లోంజి సంస్థ వివరించింది. డ్రిల్ చేస్తే జీఆర్సీ డ్యామేజ్ అవుతుందని తెలిపింది. స్ట్రక్చర్ నిర్మాణం పూర్తయి రెండేళ్లు అవుతుందని.. ఎలాంటి నాణ్యత లోపం లేదని వెల్లడించింది. అయినా ఈ ఘటనపై తాను రివ్యూ చేస్తున్నామని.. ఆ సంస్థ ప్రతినిధులు వెల్లడించారు.ఈ సచివాలయాన్ని గత ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించింది. అయితే.. సచివాలయ నిర్మాణంలో పలు సమస్యలు ఉన్నట్లు ఎప్పటి నుంచో ఆరోపణలు ఉన్నాయి. సచివాలయం నిర్మాణంలో నాణ్యత లోపాలు ఉన్నాయని కాంగ్రెస్ నేతలు ఆరోపణలు చేశారు. తన ఛాంబర్‌తో పాటు టాయ్‌లెట్స్‌లోనూ శబ్ధాలు వస్తున్నాయని.. అప్పట్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అధికారులకు చెప్పారు

## బ్యాంకర్లకు మంత్రి తుమ్మల చురకలు

-మొదటిపేజీ తరువాయి

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతోపాటు తుమ్మల నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమం వేదికగా నాబార్డ్ స్టేట్ ఫోకస్ పేపర్‌ను మంత్రులు ఆవిష్కరించారు.

**పేపర్లో చూశా..**

అనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. సామాన్యుల పట్ల వ్యవహరిస్తున్న తీరు కారణంగా బ్యాంకర్లకు ఆయన చురకలంటించారు. రుణం తీర్చలేదని రైతు ఇంటి గేటును బ్యాంకర్లు తీసుకెళ్లినట్లు పేపర్లో చూశానని ఆయన పేర్కొన్నారు.

**వారిని ఏం చేస్తున్నారు?**

అయితే మరి వేల కోట్లు రూపాయిలు బ్యాంకుల్లో అప్పుగా తీసుకొని.. ఆ రుణాన్ని చెల్లించని వారిని ఏం చేస్తున్నారని ప్రజలు తమను నిలదీస్తున్నారని తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. అలాంటి వారి వద్ద నుంచి నగదును ఎందుకు రికవరీ చేయలేక పోతున్నారని ఈ వేదిక మీద నుంచి బ్యాంకర్లను సూటిగా తుమ్మల ప్రశ్నించారు. బ్యాంకింగ్ రంగం.. వ్యవసాయంపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే బ్యాంకులకు వచ్చే రైతులను గౌరవించాలని బ్యాంకర్లను ఆయన కోరారు.రైతలంటే అడుక్కునే వారు.. బ్యాంకులంటే ఇచ్చే వారు అనే భావనతో ఉండ వద్దని బ్యాంకర్లకు ఈ సందర్భంగా ఆయన హితవు పలికారు. రైతులంటే ఈ వ్యవస్థను రక్షించేవారని మంత్రి తుమ్మల అభివర్ణించారు. అయినా రైతులకు బ్యాంకులు ఇచ్చిన లోన్ ఎంత? అందులో వారు ఎగ్గొట్టింది ఎంత శాతమని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. బ్యాంకులు ఇచ్చిన వ్యవసాయేతర రుణం ఎంత? వాళ్లు ఎగ్గొట్టింది ఎంత? ఒక్కసారి పరిశీలన చేసుకోవాలని బ్యాంకర్లకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టం చేశారు.

## వచ్చేది డబుల్ ఇంజన్ సర్కారే



-మొదటిపేజీ తరువాయి

మారింది సీఎం, పార్టీ జెండా మాత్రమే.. పరిపాలన మాత్రం అలానే ఉంది" అని అన్నారు. బీజేపీ మాత్రమే మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. బీజేపీ అభ్యర్థులు గెలిస్తే ప్రశ్నించే గొంతుకగా శాసనమండలిలో ఉంటారన్నారు. బీఆర్ఎస్ పార్టీ శాసనమండలిని నిర్వీర్యం చేసిందని వ్యాఖ్యలు చేశారు. అసలు శాసనమండలి ఉందా లేదా అన్న అనుమానం కలిగేటట్టు బీఆర్ఎస్ వ్యవహరించిందన్నారు. హైదరాబాద్‌లో నిరుద్యోగుల వద్దకు వచ్చి రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తుచేశారు. కేంద్రం పీఆర్సీ ప్రకటించినా రాష్టంలో మాత్రం ఇప్పటి వరకు ప్రకటించలేదన్నారు. రాబోయే రోజైల్లో కొత్త ఇంటర్నేషనల్ స్కూల్ మాట దేవుడేరుగు ఉన్న స్కూళ్లకు రంగులు వేయలేని పరిస్థితి తెలంగాణలో ఉందన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని కాంగ్రెస్, బీఆర్ఎస్ దెబ్బతీశాయని దుయ్యబట్టారు. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, వరంగల్ మెగా టెక్స్ టైల్ పార్క్, కరీంనగర్ యూరియా ఫ్యాక్టరీ, ఎన్‌టీపీసీలో విద్యుత్ ఉత్పత్తి అంతా బీజేపీ హయాంలోనే జరిగిందని తెలిపారు. రైతులకు సబ్సిడీతో ఎరువులు అందిస్తున్నది మోడీ ప్రభుత్వమని స్పష్టం చేశారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించింది మోడీ అని అన్నారు. 2014లో మోడీ ప్రధాని కాక ముందు 3 వేల కోట్లతో ధాన్యం కొనుగోలు చేస్తే ఇప్పుడు 26 వేల కోట్లతో తెలంగాణ రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నామన్నారు. "కేంద్రం ఏం చేసింది అంటూ మాట్లాడుతున్నారు. కేసీఆర్, రేవంత్ కలిసి వస్తే రండి. పదేళ్ళలో మోడీ ప్రభుత్వం ఏం చేసిందో చూపిస్తాం. గ్రామ పంచాయితీలకు రాష్టం నుంచి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. హరీష్ రావు, కేటీఆర్ కేంద్రం ఇచ్చిన నిధులపై చర్చకు సిద్ధమా" అంటూ సవాల్ విసిరారు. రామగుండం ఎరువుల ఫ్యాక్టరీకి ప్రధాని మోడీ వస్తే కేసీఆర్ ఫామ్ హౌస్‌లో పడుకున్నారని మండిపడ్డారు. రాబోవు అన్ని ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి గుండు సున్నా మాత్రమే వస్తుందన్నారు. కర్ణాటక, తెలంగాణ, హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమన్నారు. తెలంగాణలో అధికారంలో వచ్చేది డబుల్ ఇంజన్ సర్కార్ మాత్రమే అంటూ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## రేవంత్ రెడ్డి చేసిన పరిశోధన పూర్తిగా విఫలం

-మొదటిపేజీ తరువాయి

వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, అసలు రాహుల్ గాంధీ కులం ఏమిటో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఏ మతానికి చెందిన వారో కూడా చెప్పాలని నిలదీశారు. రాహుల్ గాంధీ తాత పేరు ఫిరోజ్ జహంగీర్ గాంధీ అని మీకు తెలుసా? అని అడిగారు. హిందూ మతంలో తండ్రి కులం సంక్రమిస్తుందని ఆయన అన్నారు. ఎవరు చట్టబద్ధంగా మారారనే (కులం లేదా మతం) విషయంపై చర్చించాలనుకుంటే 10 జన్‌పథ్ నుండి ప్రారంభిద్దామని ఆయన అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై దృష్టి మరల్చాలని రేవంత్ రెడ్డి భావిస్తున్నారని, కానీ సాధ్యం కాదని బండి సంజయ్ స్పష్టం చేశారు. ముస్లిం రిజర్వేషన్లకు బీజేపీ వ్యతిరేకమని ఆయన తేల్చి చెప్పారు. మతపరమైన రిజర్వేషన్ల ప్రయత్నాలను అడ్డుకుంటామని ఆయన అన్నారు.

## పెచ్చులు ఊడటం చిన్న విషయం



**హైదరాబాద్:** తెలంగాణ సెక్రటేరియట్‌లోసీఎం చాంబర్ పక్కన పెచ్చులు ఊడిన ఘటనపై రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి స్పందించారు. ఈ విషయమై శుక్రవారం(ఫిబ్రవరి14) కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. రెయిలింగ్ ఊడిన ఘటనపై విచారణ చేయాలని ఆర్‌అండ్‌బీ ప్రిన్సిపల్ సెక్రటరీని ఆదేశించినట్లు తెలిపారు. విచారణ నివేదిక వచ్చాక అసలు విషయం ఏంటనేది తెలియజేస్తాం. ప్రభుత్వానికి రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్) లాంటి ప్రధానమైన పనులు చాలా ఉన్నాయి. పెచ్చులు ఊడటం చిన్న విషయం..ఆ అంశాన్ని అధికారులు చూసుకుంటారు'అని కోమటిరెడ్డి పేర్కొన్నారు. కాగా, ఇటీవల తెలంగాణ సచివాలయంలో పీవోపీ పార్టిషన్ స్వల్పంగా కూలింది. పెచ్చులు ఊడిపడ్డాయి. సీఎం ఛాంబర్ అంతస్తులో పెచ్చులు ఒక్కసారిగా ఊడిపడి కింద ఉన్న రామగుండం మార్కెట్ కమిటీ ఛైర్మన్ కారుపై పడ్డాయి. కారులో ఎవరూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. పెచ్చులు ఊడిపడడంతో ఉద్యోగులు ఆందోళన చెందారు. పీఓపీ పెచ్చులు ఊడి పడటంతో అధికారులు, భద్రతా సిబ్బంది అప్రమత్తం అయ్యారు. ఇటీవలే కొత్తగా నిర్మించిన తెలంగాణ సచివాలయం పీఓపీ కూలడం చర్చనీయాంశంగా మారింది. సచివాలయ నిర్మాణ లోపాలపై చర్చ జరుగుతోంది.

# క్రాంతికారి యుగ పురుషుడు.. సంత్ సేవాలాల్ మహారాజ్ జయింతి...

**దేశంలోని పదిహేను కోట్ల బంజారాల ఆరాధ్యదైవం.**
**ట్యాంక్ బండ్ పై సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహం ఏర్పాటుకు నేతలు డిమాండ్.**
**ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాలుగా మార్చాలంటున్న రచయితలు.**
**ఆయన జీవిత చరిత్ర నేటి రేపటి యువతరానికి స్ఫూర్తి దాయకం. ్న బంజారా సమాజం ఆయనను ఆధ్యాత్మిక గురువు గా గౌరవిస్తారు.**
**ముఢ నమ్మకాలను తొలగించి వారి జీవన విధానంలో సంస్కరణలు తీసుకువచ్చిన సంఘ సంస్కర్త.**
**శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ గారి 286 వ జయంతి సందర్భంగా ..**

సంత్ శిరోమణి సేవాలాల్ మహారాజ్ బంజారాలను మంచి మార్గంలో నడిపించడానికి కృషి చేసి, ఆయన భక్తి, ప్రబోధనల ద్వారా బంజారా సమాజానికి చైతన్య పరిచి, సమాజానికి దిశానిర్దేశం చేసిన యుగ పురుషుడు, ధర్మపరీరక్షకుడు, ఆధ్యాత్మిక గురువు, సంత్ సేవాలాల్ మహారాజ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అనంతపూర్ జిల్లా గుత్తి తాలూకా లోని గుత్తి కోట రామచంద్రకొండకు మధ్యలో ఉన్న చౌడేశ్వరి కొండ పాదంలోని రాంజీ నాయక్ తాండ (ప్రస్తుతం సేవాగడ్ ) లోని రామావత్ భీమా నాయక్, ధర్మణియాడి అను బంజారా దంపతులకు 1739 లో ఫిబ్రవరి నెల 15 వ తేదిన జన్మించారు. సేవాలాల్ తల్లి ధర్మణియాడి కర్ణాటక రాష్ట్రం,దావణగెరె జిల్లా సుర్గొండన్ కొప్ప గ్రామానికి చెందిన జయరాం వడ్త్యా గారి కుమార్తె.ఈమెకు గుత్తి కోట ప్రాంతానికి చెందిన రాంజీ నాయక్ పెద్ద కుమారుడు భీమా నాయక్ తో వివాహం జరిగింది. కాని ఆమెకు 12 ఏళ్ళ వరకు సంతానం కలగలేదు. భార్యాభర్తలు ఇద్దరు చింతాగ్రస్తులై ఉండిరి. ధర్మణియాడి తన భర్త భీమా నాయక్ తో తనకు సంతానం ప్రాప్తి కలిగించమని బంజారాల ఆరాధ్య దేవత జగదాంబ దేవిని వేడుకుంది. ఆమెను ఓదార్పుతూ భీమా నాయక్ సంతానం ప్రాప్తికై ఘోర తపస్సు చేస్తాడు.వీరికి సాతీ భవానీ అను ఏడుగురు దేవతలు ప్రత్యక్షమై తమ కోరికను అడుగుతారు, మాకు పుత్ర సంతానం పెట్టమని వేడుకొంటారు.అమ్మవారు అంటారు, పుత్ర సంతానం కలుగుతుంది కాని నీ మొదటి సంతానం ను 12 సంవత్సరాల తరువాత మాకే ఇవ్వాలని ఒప్పందం కుదుర్చుకుంటారు. కొన్ని రోజుల తర్వాత ధర్మణియాడి గర్భం ధరిస్తుంది. బిడ్డ పుట్టిన తర్వాత సాతీ భవానీ ఆ బిడ్డకు ఉయ్యాలలో వేసి సేవాలాల్ అని నామకరణం చేసి వేళ్ళి పోతారు. ఆ తర్వాత భీమా నాయక్ వారు తమ బిడారు (లదణి) లతో కర్నాటక లోని శివమొగ్గ ప్రాంతమునకు వేళ్ళిపోతారు. సంవత్సరం ప్రాయంలో ఉన్నప్పుడు బాలుడు కొండమీద గుడిలో చాముండేశ్వరి మాతతో ఆడుకుంటున్నప్పుడు తండ్రి గమనిస్తాడు. అప్పుడు బాలుడు అంటాడు మేము రోజు ఆడుకుంటాము అని సమాధానం చెప్పుతాడు.



### బాల్య జీవితం..

సేవాలాల్ మహారాజ్ తండ్రి భీమా నాయక్ ఇంట్లో మొత్తం 3755 ఆవులు ఒక ఆంబోతు, పేరు గరాస్యాసాండ్ , ఒక గుర్రము పేరు తోళారాం ఘోడో , మరియు 6,400 బిడారి ఎద్దులుండేవి.
సేవాలాల్ గోవులను మేపెటప్పుడు తన వెంట తీసుకొని వచ్చిన సద్ది మూటను గోవులకు తినిపించే వారట, ఆకలి అయినప్పుడు మట్టితో సిరా నైవేద్యం తయారు చేసి తినే వారట.ఆవులను కాసే టప్పుడు ఎప్పుడూ భజన చేస్తుండేవారు, రాళ్ళను కంచు పళ్ళెములుగా, మోదుగ ఆకులను తాళాలుగా చేసి భజన చేసేవారు.
సేవాలాల్ చిన్నప్పటి నుండి జగదాంబ దేవి అనుగ్రహముతో పుట్టిన అమ్మవారి భక్తుడు. 12 సంవత్సరాల వయస్సులోనే అద్భుతమైన చమత్కారం చేసారని అప్పటి నుండి తల్లిదండ్రులు, తాండ ప్రజలు, సేవాలాల్ ను దైవాంశ సంభూతుడుగా కొనియాడారు. సేవాలాల్ కు 12 ఏళ్ళ వయస్సు వస్తుంది. ఏడుగురు దేవతలు ప్రత్యక్షమై భీమా నాయక్ ను తన మొదటి సంతానం సంత్ సేవాలాల్ మహారాజ్ ని పంపుమని కోరుతారు. కాని సేవాలాల్ అందుకు ఒప్పుకోడు. తల్లిదండ్రుల సేవ చేయాలని అంటాడు. సేవాలాలను జగదాంబ దేవికి అప్పగిస్తుంటే సేవాలాల్ అంటారు,హే జగదాంబ! నేను నిన్ను భక్తి శ్రద్ధలతో పూజిస్తాను . కానీ నీవు పూజకో బలి కోరుతున్నావు అది నాతో సాధ్యం కాదు, నేను ఇవ్వలేను. నేను శాఖాహారుని నీవు మాంసాహారివి ఆలా కుదరదు. ఆధ్యాత్మిక చింతనతో చూస్తే అది పూర్తిగా విరుద్ధము అని చెప్పుతాడు. అప్పుడు జగదాంబ దేవి సేవాలాల్ తో పాటు తాండ వాసులను ఎన్నో కష్టాల పాలు చేస్తుంది. లక్షల ఆస్తి నష్టం వాటిల్లుతుంది. భీమా నాయక్ కుటుంబాన్ని దేవి అన్నం దొరకకుండా కష్టాల పాలు చేస్తుంది.అయిన సేవాలాల్ లొంగిపోడు. అందువలన దేవి ఆఖరికి విధి లేక, “సరసిలోయా” అను ప్రాంతంలో ప్రత్యక్షమై కోరికలను కోరుకోమని చెపుతుంది. జగదాంబ దేవి సేవాలాల్ కు తన విశ్వరూపాన్ని చూపిస్తుంది. సూర్య చంద్రులను తన కళ్ళుగా మొత్తం విశ్వం తన శరీరంగా దర్శనమిస్తుంది. అది చూసిన సేవాలాల్ ఆశ్చర్యచకితుడౌతాడు, ఆమె చెప్పినదంతా వింటూ కోరికలను కోరుతాడు. మా చనిపోయిన ఆవులను, ఎద్దులను ఇవ్వమంటాడు.జగదాంబ దేవి సరే అంటుంది.నా సంతతి వారికి పద్నాలుగు తరాలు నీ పూజలు చేసుకోనెటట్లు వరము ఇమ్ము అన్నాడు, సరే అని చెప్పింది. నా నోటి నుండి వచ్చే ప్రతి వాక్కు అమలు కావాలి అన్నాడు. సరే అని చెప్పింది.అన్ని వరాలను పొందిన సేవాలాల్ తన చేతితో దేవి పూజ చేయాలని నిశ్చయించు కుంటాడు. అప్పుడు వారి వద్ద పన్నెండు సేర్ల బియ్యం మాత్రమే ఉంటాయి.కానీ మనుషులు చూస్తే పదివేల మంది పై బడి ఉంటారు. ఈ బియ్యంతో ఇంత మంది భోజనాలు ఎలా చేస్తారు? అని అంటాడు. సేవాలాల్ తో జగదాంబ దేవి అంటుంది, నీకు ఎందుకు భయం అవే బియ్యం సరి పోయి ఇంకా మిగులుతాయి. ఆ బియ్యం మీ తల్లికి ఇచ్చి చుట్టూ ధేరా కట్టండి, వంట చేసి మీ తల్లి ధర్మణి చేతుల మీదుగా దేవి పూజ చేయించు, అదే బియ్యం పది వేల మంది భోజనాలు చేసిన ఇంకా మిగులుతుంది.నేను పెట్టిన అన్ని పరీక్షలో నేగ్గావు కనుక నీవే అసలైన భక్తుడివి అని చెప్పి జగదాంబ దేవి ఆశీర్వదిస్తుంది.అప్పటి నుండి సేవాలాల్ చెప్పిన మాటలు నిజం కావడంతో తాండ వాసులందరు మానవ రూపంలో అవతరించిన దేవుడని పూజలు చేయడం ప్రారంభించారు.

### ఆరాధ్య దైవం..

జీవితాంతం బ్రహ్మచర్యం పాటించిన సంత్ సేవాలాల్ మహారాజ్ క్రీ.శ 18 వ శతాబ్దంలో భారత దేశం మొత్తం సంచరిస్తూ ఆవులను మేపుకుంటు సమస్త బంజారా సమాజాన్ని జాగృతం చేసి, సంచార జీవితం నుండి తాండ రూపంలో స్థిర నివాసం ఏర్పరుచుటకై తన వంతు కృషి చేశారని అందుకే ఈ రోజు 15 కోట్ల బంజారా ప్రజల ఆరాధ్య దైవంగా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

### భవిష్యవాణి..

కలియుగం గూర్చి ఇలా ముందే చెప్పారు. ఇది సతియుగము ఆ తర్వాత కలియుగం వచ్చును, కలియుగంలో లోకం అల్లకల్లోలమగును, అమ్మకు బిడ్డ భారమగును, నీళ్ళ బాటిళ్లు అమ్మబడును, ఒక రూపాయికి పదమూడు శెనగలు అమ్ముడు పోవును. మహమ్మారి గురించి ఇలా అన్నారు మనుషులకు రకారకాల రోగాలు రావచ్చు, వైద్యులు రోగాల పరీక్షలు చెయ్యొచ్చు, కాని రోగం ఏదో తెలియక పోవచ్చు, మాట్లాడుతూ మాట్లాడుతూ రోగి చనిపోవచ్చు.

ఇంటింటికి నాయకులు కావచ్చు, ఆకాల కష్టవిపత్తులు సంభవించవచ్చు,ఊరి పెద్దలు పంచాయతీ చేసి పేద ప్రజలను దండించి తినొచ్చు ,వాళ్ళ వంశం నరకం అనుభవించవచ్చు. అడవి నెమళ్ళలను తినొద్దు, గోవులను కసాయి లకు అమ్మొద్దు అనే ప్రచారం వస్తుంది. ఈ ప్రపంచంలో మహిళల రాజ్యం రావచ్చు, చరవాణి గురించి అప్పట్లో చెప్పిన మాటలు క్షణంలోనే సమాచారం అంతటా వ్యాపించవచ్చు(మల్కెర్ వాతే పల్కేం కళియ) అన్నదమ్ముల, తండ్రికొడుకుల,అత్తకోడళ్ళ కొట్లాటలు జరగవచ్చు. తోళారామ్ అనే పేరు గల అశ్వం పై కుర్చోని దక్కన్ పీఠభూమి ప్రాంతంలో “గో” దళము తీసుకొని తిరుగుతూ నైజాం నవాబు గోదళమును చూసి భయపడి ప్రజలందరిని గమనించి బంజారా హిల్స్ లో ఉండమని చెప్పారు. ఎవరి పరిపాలన సాగునో వారు అబద్ధం చెప్పిన నిజమగును, సత్యం అసత్యమగును , స్త్రీల పై అత్యాచారం జరుగును, పాపిష్టుల కాలం రావచ్చు, వారి ఇంట్లో డబ్బులు కొదవ ఉండక పోవచ్చు, వీరి పాలన భరించలేక మనుషులు అడవీ బాట పట్టవచ్చు. ఒక ఆవు ఖరీదు లక్ష కావచ్చు గోవులకు మేత దొరక్కుండా అవి చని పోవచ్చు, వాటిని ఎవరు పట్టించకపోవచ్చు,గోవు కళేబరాలు కుప్పలు తెప్పలుగా పడొచ్చు, నేను చెప్పిన మాటలు అక్షరాలా నిజం కావచ్చు.

### జాదుగర్ వడ్త్యా..

జాదుగర్ వడ్త్యా పేరు నర్సింగ్ దాదా గల వ్యక్తి సంత్ సేవాలాల్ ను పరీక్షించుటకు తన స్వంత మనుమడు పేరు చింగ్ర్యా ను ఆడపిల్ల వేశంలో తీసుకొనిపోయి తన కోడలికి ఇంత వరకు సంతానం పుట్టలేదు. ఈమె పై దయ ఉంచి పుత్ర సంతానం ప్రసాదించాలని కోరుతారు. మీ కోరిక నేరవేరుతుంది అని సేవాలాల్ దీవిస్తాడు.అప్పుడు జాదుగర్ వడ్త్యా నవ్వుతూ, ఎగతాళి చేస్తూ మగ వారికి సంతానం ఎలా కలుగుతుంది, అని చెప్పే సరికి చింగ్ర్యా అనే పేరు గల అబ్బాయికి మూత్రం వస్తుంది, విప్పి చూసే సరికి నిజంగా స్త్రీ రూపంలో చింగ్రీ గా మారుతాడు, మళ్ళీ వెనుతిరిగి మహారాజ్ వద్ద వేళ్ళి కాళ్ల పై పడి జాదుగర్ వడ్త్యా క్షమించ మని వేడుకుంటాడు, సేవాలాల్ అంటారు, నా వాక్కుకు తిరుగులేదు అని చెప్పే సరికి ఆ అబ్బాయి లభో దిభో మని ఏడుస్తారు.నరులను నారి చేసి, రాళ్ళతో డప్పు చేసి, మట్టితో నైవేద్యం చేసి, నిర్జీవిని సజీవంగా చేసిన సేవాభాయా, కులమత భేదాలు లేకుండా ఆధ్యాత్మిక చింతనతో అద్భుతాలు సృష్టించి, అహింసా, పాపము, మత్తు మందు శాపము, చెప్పిన సేవాభాయా బంజారా ప్రజలను సన్మార్గంలో నడిపించిన దేవుడు.

### మరణం...

సంత్ సేవాలాల్ మహారాజ్ తేదీ: 06 డిసెంబర్ 1806 లో మహారాష్ట్రలోని వాసీం జిల్లా మనోరా తాలుకా లోని ఉమ్రి సమీపంలో రూయిగడ్ తాండలో మరణించారు.ఆయన సమాధి బంజారాల కాశీ అని పిలువబడే ప్రసిద్ధి చెందిన పోహారాగడ్ లో ఉంది .అచట మహారాష్ట్ర ప్రభుత్వం ఐదు అంతస్థుల బంజారా మ్యూజియం ఏర్పాటు చేసి నంగారా భవన్ అని నామకరణం చేశారు. సంత్ సేవాలాల్ మహారాజ్ యొక్క గుర్రపు స్వారీ విగ్రహం చూపరులను విశేషంగా ఆకట్టుకుంటుంది. నేటి ఆధునిక యుగంలో ఘన కీర్తి ప్రతిష్టలు పొందుతున్న సంత్ సేవాలాల్ మహారాజ్ జీవితం బంజారా సమాజానికి స్ఫూర్తి దాయకం.



వ్యాసకర్త
- రాథోడ్ శ్రావణ్, 9491467715
- ఇన్చార్జి ప్రిన్సిపాల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల
గుడిహత్నూర్, ఆదిలాబాద్ జిల్లా

# మద్దతు ధరపై కమిటీలకే పరిమితం

బడ్జెట్ ప్రవేశ పెట్టబోయే ముందు కేంద్రంలో ఎవరు అధికారంలో ఉన్నా వివిధ తరగతుల ప్రతినిధులతో చర్చలు జరపటం ఒక తంతుగా జరుగుతున్నది. అన్ని రోడ్లూ రోమ్‌కే అన్నట్లుగా ఏ పాలక వర్గ పార్టీ చరిత్ర చూసినా గర్వకారణం ఏమీ లేదు. సంపదలలో పెద్ద పీట కార్పొరేట్ శక్తులకే వేస్తున్న కారణంగానే అసమానతలు ఏటేటా పెరుగుతున్నాయి. తంతుగా అయినా బడ్జెట్ చర్చకు రైతు సంఘాలను కేంద్ర ప్రభుత్వం ఆహ్వానించలేదు.కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత, ఇతర అంశాల గురించి పరిశీలించేందుకు 2022 జులైలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఇంతవరకు అది ఏం చేసిందో ఎవరికీ తెలియదు. వారు నివేదిక సమర్పించరు. ప్రభుత్వమూ అడగదు. అంతా ఒక నాటకంగా మారింది. ఈ లోగా 2021లో క్షమాపణలు చెప్పి మరీ వెనక్కు తీసుకున్న మూడు సాగు చట్టాలను మరో రూపంలో ముందుకు తెచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం పావులు కదుపుతోంది. దేశంలో భూ కమతాలు పద్నాలుగు కోట్లకు పైగా ఉన్నాయి. వాటిలో 88 శాతం రెండున్నర ఎకరాల లోపు కలిగిన రైతులే ఉన్నారు. వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదంటూ వారందరినీ కార్పొరేట్లకు అప్పగించేందుకు తన బాధ్యతను వదిలించుకొనేందుకు కేంద్రం చూస్తున్నది. ఒకసారి అది జరిగితే రాష్ట్రాలు కూడా అదేబాట పడతాయి. పరిశ్రమలు, వాణిజ్యాలకు అనేక రక్షణలు, రాయితీలు ఉన్నాయి. వాటి మాదిరిగానే తమకూ కల్పించాలని రైతులు కోరటం గొంతెమ్మ కోర్కె కాదు. కనీస మద్దతు ధరను ఒక్క హక్కుగా చట్టబద్ధం చేయాలని కోరుతున్నారు. పారిశ్రామిక ఉత్పత్తులకు, ఎగుమతులకు, దిగుమతులకూ రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం రైతులను ఎందుకు విస్మరిస్తున్నది? పోనీ వ్యవసాయం ఉపాధి కల్పించటం లేదా? పరిశ్రమలు, సేవారంగాల కంటే ఎక్కువ 44 శాతం మందికి కల్పిస్తున్నది. సంఘటితంగా పోరాడే స్థితిలో వారు లేకపోవటం తప్ప మరొకటి కనిపించటం లేదు. మనకు అవసరమైన వంట నూనెల్లో 60 శాతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. దానికి ఎన్నో రాయితీలు ఇస్తున్నది ప్రభుత్వం. కానీ ఇక్కడ నూనె గింజలు పండించేవారికి ధరల గురించి ఒక హామీ ఇవ్వటానికి ముందుకు రావటం లేదు. మార్కెట్ శక్తుల దయాదాక్షిణ్యాలకు వదిలివేస్తున్నది. గతేడాది సోయా, ఆవ రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువే పొందారు. మరోవైపున బియ్యం, గోధుమలు, ఉల్లి, పంచదార వంటి వాటి ఎగుమతుల మీద నిషేధం పెట్టి మార్కెట్లో రైతులకు అన్యాయం చేశారు. వినియోగదారులకు మేలు చేయటం అంటే రైతుల నోట్లో మట్టి కొట్టటం కాదు కదా! ప్రభుత్వం నిర్ణయించిన మొత్తం కంటే తక్కువకు రైతుల నుంచి చెరకును మిల్లులు కొనుగోలు చేయకూడదు (అది గిట్టుబాటు కావటం లేదు). అదే మాదిరి ఇతర పంటలకు ప్రభుత్వం ఎందుకు హామీ ఇవ్వటానికి నిరాకరిస్తున్నది? కనీస వేతన చట్టాన్ని అమలు జరపకపోతే కార్మికులు కోర్టులకు ఎక్కే హక్కు ఉంది, కానీ రైతులకు కనీస మద్దతు ధరలకు అలాంటి అవకాశం లేదు. దాదాపు పదిహేను కోట్ల మంది రైతులు ఉండగా వారిలో తొమ్మిది కోట్ల మందికి ఏటా ఆరు వేల రూపాయలు ఇచ్చి అదే మహాభాగ్యం అని చెబుతున్నది. తప్పుల తడకలతో కూడిన గణాంకాలు (వివిధ సూచికలను ప్రకటించినపుడు ప్రభుత్వమే అలా చెబుతున్నది. ఉదా : దేశ ఆకలి సూచిక) వెల్లడించినదాని ప్రకారం 2004-05లో వ్యవసాయ వాణిజ్య సూచిక 87.72గా ఉన్నది. 2010-11 నాటికి 102.95కు పెరిగింది. దాని ప్రకారం పెట్టుబడుల కంటే పంటల అమ్మకం ద్వారా ఎక్కువ పొందారని భాష్యం చెప్పారు. అదే 2022-23లో ఆ సూచిక 97.21కి పడిపోయింది. అంటే రైతులు పొందుతున్నది తగ్గిపోయింది. అందుకే రైతుల కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కోరుతున్నారు. రద్దు చేసిన మూడు సాగు చట్టాలను మూడు సంవత్సరాల తరువాత కేంద్ర ప్రభుత్వం దొడ్డిదారిన మరో రూపంలో ముందుకు తీసుకురావటం ఆందోళన కలిగించే అంశం. నేషనల్ అగ్రికల్చర్ మార్కెటింగ్ పాలసీ (నాంప్)ని 2024 నవంబరు 25న కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దీనికి వ్యతిరేకంగా సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) ఆధ్వర్యాన డిసెంబరు 23న దేశమంతటా నిరసన తెలిపారు. అనేక మంది నిపుణులు విమర్శించారు. దాని మీద అభిప్రాయాలు తెలిపేందుకు కేవలం పదిహేను రోజులు మాత్రమే కేంద్రం గడువు ఇచ్చింది. ఇప్పుడున్న మార్కెటింగ్ వ్యవస్థలో ఎలాంటి లోపాలు లేవని కాదు, దాన్ని సంస్కరించకూడదని ఎవరూ చెప్పటం లేదు. అయితే ఆ పేరుతో ఇప్పుడున్నదాని కంటే ప్రమాదకరమైన ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి సంస్థలు సూచించిన పద్ధతిలో సమూల మార్పులు ప్రతిపాదించటం ఆందోళనకరం. దాని ప్రకారం దేశమంతటిని అనుసంధానించే ఒకే మార్కెట్‌ను ఏర్పాటు చేస్తారు. ఇదంతా చిన్న రైతులు, చిన్న వ్యాపారుల ప్రయోజనాల కంటే కార్పొరేట్లకే ప్రాధాన్యత ఇచ్చే వ్యవహారం. రైతులు ముడి సరకును సరఫరా చేసేవారిగా మాత్రమే ఉంటారు. వాటి నుంచి ఉత్పత్తులు తయారు చేయటం, వాణిజ్యం, ఎగుమతి అంతా కార్పొరేట్లదే. ఈ క్రమంలో తేలే మిగులులో రైతుల వాటా గురించి ఎక్కడా స్పష్టత లేదు. అంతే కాదు కనీస మద్దతు ధరలకు ఎలాంటి హామీ ప్రస్తావన కూడా లేదు. అలాంటి ఉద్దేశ్యం ఉంటే ఈ పాటికి కేంద్ర ప్రభుత్వం దాని గురించి ఒక స్పష్టత ఇచ్చి ఉండేది. రైతాంగానికి గరిష్ట ప్రయోజనం, డిజిటల్, పారదర్శకత, జాతీయ మార్కెట్ సమాచారం వంటి పదజాలం ఎంతగా వల్లించినా వాటిని వినియోగించుకొనే అవకాశం ఎంత మంది రైతులకు ఉంటుందన్నది ప్రశ్న. ఇప్పుడు అనేక నియంత్రణలు ఉన్నా వాటిని ఖాతరు చేయకపోవటం, దొడ్డిదారిన ఉల్లంఘిస్తున్న కంపెనీలపై అసలు ఎలాంటి నియంత్రణలు ఉండకూడదని ఈ ప్రతిపాదనల్లో ఉన్నది. వ్యవసాయం ఉమ్మడి జాబితాలో ఉన్నప్పటికీ ఈ విధానంతో రాష్ట్రాల హక్కులు, నియంత్రణలకు నీళ్లు వదులుకోవాల్సిందే. అమల్లోకి వచ్చిన తరువాత గానీ ఇతర మంచి చెడ్డలు వెల్లడి కావు. ఫిబ్రవరి 14వ తేదీన కేంద్ర, పంజాబ్ రాష్ట్ర ప్రభుత్వం, రైతు సంఘాల ప్రతినిధుల మధ్య జరిగే చర్చల ఎజెండా ఏమిటో తెలియదు. ఎవరెవరు పాల్గొనేదీ ఇంకా స్పష్టం కాలేదు. ఒకటి మాత్రం స్పష్టం, ఇది ఒక రోజులో తేలే వ్యవహారం కాదు. కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని 2012 లోనే సిఎంగా ఉండగా నరేంద్ర మోడీ కమిటీ నాటి కేంద్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. దీని గురించి తాజా పార్లమెంటరీ కమిటీ కూడా సిఫార్సు చేసినా మోడీ మొరాయిస్తున్నారు. పార్లమెంటరీ కమిటీ సిఫార్సును అమలు చేయాలంటూ కేంద్రానికి సూచించాలని రైతు సంఘాల నేతలు సుప్రీం కోర్టును కోరారు. వ్యవసాయ గ్రాంట్లపై ఏర్పాటైన కమిటీ 2024-25 నివేదికను గతేడాది డిసెంబరు 20న పార్లమెంటుకు సమర్పించింది. దీన్ని కేంద్రం ఆమోదిస్తే అమలుకు ఉపక్రమించాలి. తిరస్కరిస్తే కారణాన్ని చెప్పాల్సి ఉంటుంది. పార్లమెంటరీ కమిటీ చేసిన సిఫార్సు ఇలా ఉన్నాయి. ప్రస్తుతం ఏడాదికి ఇస్తున్న కిసాన్ సమ్మాన్ యోజన మొత్తం రూ. ఆరు వేలను పన్నెండు వేలకు పెంచాలి (దాన్ని చూసి కొంత మంది అమలు జరగనున్నట్లు ప్రచారం చేశారు). ఈ ప్రోత్సాహకాన్ని కౌలు రైతులు, వ్యవసాయ కార్మికులకు కూడా ఇవ్వాలి. కనీస మద్దతు ధరల చట్టబద్ధతకు ఒక రోడ్ మ్యాప్‌ను సాధ్యమైనంత త్వరలో ప్రకటించాలి. వ్యవసాయ కార్మికులకు కనీస జీవన వేతనాల నిమిత్తం జాతీయ కమిషన్ ఏర్పాటు. రైతులు, వ్యవసాయ కార్మికులకు రుణాల రద్దు పథకాన్ని ప్రవేశ పెట్టాలి. వ్యవసాయ శాఖ పేరులో వ్యవసాయ కార్మికుల పేరును కూడా చేర్చాలి. కనీస మద్దతు ధరలకు అనుకూల వాదనల సారం ఇలా ఉంది. రైతులకు ధరల మీద ఒక చట్టబద్ధత ఉంటుంది. మార్కెట్ వడిదుడుకుల నుంచి రక్షణ ఉంటుంది. మధ్యవర్తుల దోపిడీ నిరోధంగా ఉంటుంది. ఉత్పత్తి ఖర్చులను భరించేందుకు, ఆర్థిక పరమైన భద్రతను మెరుగు పరచుకొనేందుకు, స్థిరమైన రాబడికి వీలు కలిగిస్తుంది.

# వాస్తవ నేస్తం

## స్థానిక వార్తలు

LOCAL NEWS

శనివారం 15 ఫిబ్రవరి 2025




## సమస్యల పరిష్కారం కొరకే ప్రజావాణి
## జడ్పీ సీఈవో జితేందర్ రెడ్డి




**వాస్తవ నేస్తం,ఇచ్చోడ :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజావాణి ద్వారా అర్జీదారుల నుంచి ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని జిల్లా జడ్పీ సీఈవో గుమ్మడి జితేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇచ్చోడ లోని రైతు వేదిక భవనంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కా ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పథకాల కోసం ప్రజా పాలనలో దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందకుంటే ప్రజావాణి ద్వారా మళ్ళీ దరఖాస్తులు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందని ఆయన పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ సత్యనారాయణ రావ్, ఎంపీడీవో కొండ లక్ష్మణ్, ఎంపీఓ సత్యానంద్, సివిల్ సప్లయ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి జాదవ్ రామారావ్, ఇతర శాఖల అధికా రులు, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## బూదాల మనోజ్‌పై దాడి చేసిన
## నిందుతులను అరెస్ట్ చేసిన పోలీసులు



**వాస్తవ నేస్తం,మధిర:** బూదాల మనోజ్ పై దాడి చేసిన నిందుతులను అరెస్ట్ చేసి విచారిస్తునట్లు వైరా ఏసీపీ రహెమాన్ తెలిపారు. నాగులవంచలోని పెట్రోల్ బంక్ లో జరిగిన ఘర్షణకు సంబంధించిన కేసు విచారణలో భాగంగా ఫిబ్రవరి 11 న చింతకాని పోలీస్ స్టేషన్ కు వచ్చిన తనపై అక్కడే ఉన్న గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయిలను అనే వ్యక్తులు స్టేషన్ ఆవరణలోనే దాడి చేశారని బోనకల్ గ్రామానికి చెందిన బూదాల మనోజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉమ్మినేని రమేష్, చింతకానికి చెందిన లగడపాటి సాయి అనే ఇద్దరు నిందుతులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు చేశారని పెర్కొన్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం చింతకాని పోలీసులు నిందుతులను అరెస్ట్ చేశారని వివరించారు. ఈవిషయమై ఏలాంటి ఆరోపణలకు తావు లేకుండా పూర్తి నిష్పక్షపాతంగా విచారణ కొనసాగుతుందని అన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకొని ఇలాంటి అనైతిక కార్యకలాపాలకు,చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని,.. చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

## నూతన తాహసీల్దార్‌ను
## సన్మానించిన రత్నాపూర్ గ్రామస్తులు

**కమాన్ పూర్ :** రామగిరి తహసీల్దార్ పి. సుమన్ ను శుక్రవారం రత్నాపూర్ గ్రామస్తులు సన్మానించారు. ఆయన ఇటీవల ముత్తారం మండలం నుండి ఇక్కడికి బదిలీపై వచ్చారు. శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమా పివి రావు, మాజీ ఎంపీటీసీ ధర్మల రాజసంపత్, మండల బిజెపీ అధ్యక్షులు కొండు లక్ష్మణ్, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు బాద్రాపు ప్రశాంత్ మాజీ వార్డు సభ్యులు కొవ్వూరి సురేష్, బొంగురాల రవి, గెల్లుచేమంతి కృష్ణ, రైతు నాయకులు బర్ల వెంకన్న, భద్రపు కృష్ణమూర్తి,కొప్పుల రవీందర్ రావు, మండల శంకర్, దాసరి మల్లన్న, జక్కుల సది, సాగర్ల తిరుపతి, మండలి శీను, ఎరుకలి బక్కయ్య,మెడగొండ మధుకర్,ఖండే కొమురయ్య, ఖండే ఓదేలు, తోగరుశ్రీహరి స్వామి,శ్రీనివాస్,జక్కుల శివ, నార్ల వినోద్,బెజ్జల చిన్న రమేష్,కొవ్వూరి బక్కయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు భద్రం...

### ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి సురక్షితంగా గమ్యం చేరండి

**బద్వేలు :** బద్వేల్ పట్టణంలో అర్బన్ ఎస్సై సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ శుక్రవారం మోటార్ బైక్ ర్యాలీ నిర్వహించారు హెల్మెట్ ధరింపుతో ప్రాణాలు సురక్షితమని...ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని బద్వేల్ పట్టణంలోని అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యత వివరిస్తూ పట్టణంలోని అర్బన్ పోలీస్ స్టేషన్ నుండి పలు ప్రధాన రహదారులలో బైకుల మీద తిరుగుతూ ర్యాలీ నిర్వహించారు, అనంతరం అర్బన్ ఎస్ఐ మాడిశెట్టి సత్యనారాయణ మాట్లాడుతూ హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతూ ఎక్కువ మంది తలకు గాయం కావడం వల్లే చనిపోతుండటం మనం చూస్తున్నామన్నారు. ఈ విచార ఘటనల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని, హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాము కాపాడుకోవాలని తెలియజేశారు. దీంతోపాటు రోడ్డు భద్రత నిబంధనలు పాటించాలన్నారు.ప్రతి వాహనదారుడు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. ఎం.వి.ఐ శేఖర్ రావు మాట్లాడుతూ హెల్మెట్ ధరించని వారిపై కఠినంగా ఎం వి యాక్ట్ ప్రకారం జరిమానాలు విధించడం జరుగుతుందన్నారు.

## ఓఆర్ఆర్‌పై రోడ్డు ప్రమాదం

**సంగారెడ్డి జిల్లా :** పటాన్ చెరు మండలం పాటి గ్రామ సమీపంలోని ఓఆర్ఆర్ పై శుక్రవారం మధ్యాహ్నం రోడ్డు ప్రమాదం జరిగింది. కొల్లురు నుండి పటాన్ చెరు వెళ్తుండగా ముందు వెలుతున్న అశోక్ లేలాండ్ ట్రాలీ ని బీఎండబ్ల్యూ కారు అతివేగంగా వచ్చి ఢీ కొట్టడంతో కారు లోని వ్యక్తి కి గాయాలు అయ్యాయి. కారు బెలూన్స్ ఓపెన్ అవడం తో ప్రమాదం నుండి వ్యక్తి బయటపడ్డాడు. కారు మాత్రం నుజ్జు నుజ్జు అయింది. ఈ విషయం తెలుసుకున్న బీడీఎల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రజా ప్రభుత్వంలో... జీతాలు అందక..

## భారంగా మారిన కుటుంబ పోషణ
## సమ్మెకు సిద్ధమవుతున్న 1962 సిబ్బంది






**వాస్తవ నేస్తం,ఆదిలాబాద్ బ్యూరో :** గత బీఆర్ఎస్ ప్రభుత్వం 1962 పశు సంచార వైద్య సేవల వాహనాలను ప్రతిష్టాత్మకంగా ప్రారంభించింది. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి నియోజక వర్గానికి ఒకటి చొప్పున వాహనాన్ని మంజూరు చేసింది. ఒక్కొక్క వాహనంలో వైద్యుడు, ఫారవేట్, డ్రైవర్, అటెండర్ చొప్పున మొత్తం నలుగురు మందిని నియమించింది. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాలో పది నియోజక వర్గాలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తం గా 1962 పశు సంచార వాహనాల ద్వారా సిబ్బంది ఎన్నో మూగ జీవాల ప్రాణాలను కాపాడుతూ, జీవం పోస్తున్నారు. అందులో పని చేస్తున్న సిబ్బందికి ప్రజా ప్రభుత్వ పాలనలో జీతాలు మాత్రం అందడం లేదు. వీరిపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తోంది. సిబ్బంది దిక్కు తోచని స్థితిలో బిక్కుబిక్కు మంటూ సేవలు కొనసాగిస్తున్నారు. చాలిచాలని జీతాలు కూడా క్రమం తప్పకుండా నెలనెల ఇవ్వకపోవడంతో వారి కుటుం బాలకు పూట గడవని పరిస్థితులు నెలకొంటున్నాయి. జీతం ఎప్పుడు వస్తుందో.. రాదో తెలియక అప్పులు చేస్తూ అర్ధాకలితో గడపే దయనీయ పరిస్థితి ఏర్పడింది.


**ప్రజా ప్రభుత్వంలో ఎదురు చూపులు..**

గత ప్రభుత్వం 1962 పశు సంచార వైద్య సేవ వాహనాలను ప్రవేశపెట్టింది. కానీ అందులో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి సకాలంలో జీతలను అందించలేకపోయింది. దీంతో వారి కుటుంబ పోషణ రోజు రోజుకు భారంగా మారింది. ప్రభుత్వం మారితే మా బతుకులు మారుతాయని ఆశ పడ్డారు. ప్రభుత్వం మారింది. ప్రజా ప్రభుత్వంలోనైనా తమ బతుకులు మారుతాయని గంపెడు ఆశలు పెట్టుకున్నారు. మా ఆశలు ఆవిరై , 1962 సిబ్బందికి నిరాశే మిగిలిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**సమ్మెకు సన్నద్ధం..**

గత ప్రభుత్వం పట్టించుకోలేదు. ప్రజా ప్రభుత్వం కూడా 1962 సిబ్బంది పై సవతి తల్లి ప్రేమను చూపు తోందని వాపోతున్నారు. పెండింగ్ లో ఉన్న వేతనా లను ఈ నెలలో చెల్లించాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా సిబ్బంది సమ్మెకు సన్నద్ధం అవుతున్నట్లు సమాచారం. ఒకవేళ అదే జరిగితే రాష్ట్ర వ్యాప్తంగా అత్యవరస పశు వైద్య సేవలు నిలిచిపో నున్నాయి. మూగ జీవాలకు వైద్య సేవలు అంద కుండా ప్రమాదం పొంచి ఉంది.

### ప్రతి నెల 5 న వేతనాలు చెల్లించాలి.



ప్రభుత్వం జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ ఆధ్వర్యంలో 108,102, 104 సిబ్బందికి ప్రతి నెల 5 వ తేదీన జీతాలు చెల్లిస్తున్నారు. మాకు మాత్రం చెల్లించడం లేరు. ప్రతి రోజూ 15 - 20 కేసులు వస్తాయి. అత్యవ సర సేవలైన కాన్పులు, కుట్లు వేయడం, శస్త్ర చికిత్స లు చేయడం, చిన్న చిన్న దెబ్బలకు ప్రథమ చికిత్సలు చేస్తూ మూగ జీవుల ప్రాణాలు కాపాడుతున్నాం. మాకు మాత్రం సకాలంలో వేతనాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. ప్రతి నెల 5 వ తేదీన ప్రభుత్వం వేతనాలు చెల్లించాలి.

**- డా.అవినాష్ వైద్యాధికారి 1962 (బోథ్)**

### కొన్ని నెలల నుంచి జీతాలు రావడం లేవు



గత మూడు నెలల నుంచి వేతనాలు రావడం లేదు. పూట గడవడం చాలా కష్టంగా ఉంది. అప్పులు చేసి, వడ్డీలు కట్టాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రతి రోజు ఉద యం 7 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు విధులు నిర్వహిస్తున్నాం. ఉదయం 8 గంట లకు బయోమెట్రిక్ ద్వారా హాజరు తీసుకుంటున్నారు. బయోమెట్రిక్ కు 5 నిమిషాలు ఆలస్యమైతే ఆ రోజు సెలవే. ఒకరోజు వేతనాన్ని కోల్పోవాల్సి వస్తుంది.

**- రోజారాణి పారావేట్, (బోథ్ )**

### అభినందనలు తప్ప.. ఇబ్బందుల్ని గుర్తించడం లేదు



విధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం చేయడం లేదు. సకాలంలో చేరుకుని మూగజీవాలను ప్రాణం పోస్తున్నాం. ప్రజలు అభినందిస్తున్నారు. ప్రభుత్వం ఎప్పుడు జీతాలు విడుదల చేస్తుందా అంటూ ఎదురు చూపులు చూస్తు న్నాం. కుటుంబ పోషణ భారంగా మారింది. ప్రతి నెల నెల జీతాలను అందించి ప్రభుత్వం ఆదుకోవాలి.

**- అబ్దుల్ ఫారుఖ్ 1962 అటెండర్, బోథ్**

# బిసిలకు అన్యాయం చేసింది కాంగ్రెస్ పార్టీ

**బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలి**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్**




**గోదావరి ఖని :** తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బిసిలను అనుగదొక్కేందుకే కులగణన పేరుతో సర్వే చేపట్టిందని, ఈ సర్వేలో 5న్నరశాతం బిసిల జనాభా ను తగ్గించి 22 లక్షల మంది లెనట్టుగా చేసింది రెవంత్ రెడ్డి ప్రభుత్వమని కులగణన అంతా తప్పుల తడకని తెలంగాణ రాష్ట్రంలోని బిసిలకు న్యాయం జరిగేదాకా పోరాడుతామని రామగుండం మాజీ ఎమ్మెల్యే బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. శుక్రవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అధ్యక్షతన బిసి కుల సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ పరిపాలనలో బిసిలకు అన్యాయం జరిగిందన్నారు. బి.ఆర్.ఎస్ ప్రభుత్వం కేసీఆర్ బిసిలకు ఉన్నతంగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో పని చేశారన్నారు. బిసి బంధు పథకం ద్వారా అర్దిక భరోసా కల్పించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కుల గణన పై బిసిలను వ్యతికేత రావడంతో ప్రభుత్వం మళ్లి కుల గణన చేపట్టనుందన్నారు. బి.సిలకు 42 శాతం విద్య ఉద్యోగ రాజకీయాల్లో అమలు చేయాలని బి.సి వర్గాలకు బ్యాంకు లోన్లు సబ్సిడీ లు అధాయపన్ను మినహాయింపు చేయాలని, ఓ బి సి మంత్రిత్వశాఖ శాఖను కేంద్రం ప్రభుత్వం ఒక ప్రత్యేక శాఖ ఎర్పాటు చేయాలని, = కార్యనిర్వాహక న్యాయ శాఖల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని, రాజ్యాంగ సవరణ చేసి 50 శాతం నిబంధన ఎత్తివేయాలని బిసి సంఘాల రౌండ్ టెబుల్ సమావేశం తీర్మాణం చేశారు. ఈ సమావేశం లో కుమ్మరి సంఘం నాయకులు ఇజ్జగిరి భూమయ్య మేదరి సంఘం నాయకులు రెడ్డి భాస్కర్ రజక సంఘం కనకరాజు ముదిరాజ్ సంఘం నాయకులు సదానందం ప్రశాంత్ ముదిరాజ్ పద్మశాలి సంఘం నాయకులు గుడెల్లి రాంచెందర్ అరే కటిక కిరన్ జీ క్రిస్టియన్ నాయకులు దివాకర్ గౌడ సంఘం నాయకులు మహేందర్ కుర్మ సంఘం నాయకులు సారన్న కోమురయ్య నాయి బ్రాహ్మణ సంఘం నాయకులు మందల వెంకటేష్ పోశం పెరుక సంఘం నాయకులు దండె మల్లేష్ విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు ఎలేశ్వరం వెంకటేష్ రాజన్నల సంఘ నాయకులు జక్కుల తిరుపతి గాండ్ల సంఘ నాయకులు ఉమాశంకర్ తో పాటు నాయకులు గోపు అయులయ్య యాదవ్ రాజయ్య బోడ్డుపల్లి శ్రీనివాస్ అచ్చే వేణు నూతి తిరుపతి నారాయణదాసు మారుతి పిల్లి రమేష్ సట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

## ఆదిబట్లలో డీసీసీబీ బ్యాంక్‌కు శంకుస్థాపన

రంగారెడ్డి : రంగారెడ్డి జిల్లా ఆదిబట్లలో హైదరాబాద్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు కు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ డీసీసీబీ బ్యాంకు చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 10 కొట్లా రూపాయలతో నూతన భావనని నిర్మించాబోతున్నామని ఎమ్మెల్యే రంగారెడ్డి తెలియజేసారు. రైతులకు ఉపయోగపడే విదంగా ఆధునతన అంగుళతో భవనాని నిర్మిస్తామన్నారు. ఆధిభట్లలో ది హైదరాబాద్ కేంద్ర సహకార బ్యాంకు కు శంకుస్థాపన చేయడం సంతోషాదయాకామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికి 2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని కొనియాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతు రైతు లేనిదే రాజ్యం లేదన్నారు.

## ఎల్బీ నగర్‌లో న్యాయవాదుల అందోళన

**రంగారెడ్డి :** రంగారెడ్డి జిల్లా కోర్టులో నిన్న న్యాయమూర్తి పై ఒక నేరస్థుడు చెప్పు విరిసి దాడి చేసిన ఘటనకు నిరసనగా ఈరోజు రంగారెడ్డి జిల్లా కోర్టుముందు న్యాయవాదులు బయటాయించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది, దీనితో ఎల్బీనగర్ దిల్సుఖ్నగర్ రహదారిపై భారీగా ట్రాఫిక్ స్తంభించింది, రాష్ట్రంలో ప్రభుత్వం మరియు దేశంలో ఉన్న కేంద్ర ప్రభుత్వాలు న్యాయవాద రక్షణ చట్టం తెచ్చి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు,న్యాయమూర్తులు నిర్భయంగా తీర్పు చెప్పే విధంగా చేయాలని,జిల్లాలో ఉన్న అన్ని కోర్టులకు మౌలిక వసతులు కల్పించాలని కోరారు న్యాయవాదులు,ఇలాంటి ఘటనలు జరగకుండా న్యాయవాదులు అందరం సంఘటితమై రానున్న రోజుల్లో జరిపే కార్యాచరణ పై చర్చించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని సీనియర్ న్యాయవాది గోవర్దన్ రెడ్డి అన్నారు




# వాలంటైన్స్ డే స్పెషల్... భయపెడుతున్న పోస్టర్

ఇండియన్ స్క్రీన్‌పై ఇంతవరకు ఎవరూ టచ్ చేయని ఓ ప్రయోగంతో సినిమా రాబోతోంది. అసలే ఇప్పుడు యంగ్ డైరెక్టర్లు అంతా కూడా కొత్త కాన్సెప్టులతో ఆడియన్స్‌ను మెస్మరైజ్ చేస్తున్నారు. మొహాలు కనిపించకుండా ట్రైలర్‌ను కట్ చేయడం అన్నది ఎలాంటి టెక్నీషియన్‌కు అయినా కష్టమే. అలాంటి ఓ విభిన్న ప్రయోగాన్ని 'రా రాజా' టీం చేసింది. శ్రీమతి పద్మ సమర్పణలో శ్రీ పద్మిణి సినిమాస్ బ్యానర్ మీద బి.శివ ప్రసాద్ దర్శకత్వంలో 'రా రాజా' చిత్రం తెరకెక్కింది. ఈ చిత్రానికి బూర్లే హరి ప్రసాద్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా, కిట్టు లైన్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరిస్తున్నారు. ఫిబ్రవరి 14న వాలెంటైన్స్ డే సందర్భంగా రా రాజా పోస్టర్ రిలీజ్ చేశారు. రోమాలు నిక్కబొడుచుకునేలా, వెన్నులో వణుకు పుట్టేలా కట్ చేసిన 'రా రాజా' ట్రైలర్‌ను ఇది వరకే అందరం చూశాం. ఒక్క యాక్టర్ ముఖం కూడా చూపించకుండా ట్రైలర్ కట్ చేసిన తీరు బాగుంది. శేఖర్ చంద్ర మ్యూజిక్, రాహుల్ శ్రీ వాత్సవ్ కెమెరా యాంగిల్స్‌తోనే అందరినీ భయపెట్టేశారు. ఇక వాలెంటైన్స్ డే సందర్భంగా రిలీజ్ చేసిన పోస్టర్ జనాల్లో మరింత ఆసక్తిని పెంచేసింది. పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ మూవీ విడుదలకు సిద్దంగా ఉంది. త్వరలోనే సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు.




# ఓటీటీ బెస్ట్ యాక్టర్‌గా రాగ్‌మయూర్ నామినేట్ రాగ్ ఫ్యావరెట్ హీరోయిన్ ఎవరంటే..!

సివరపల్లి వెబ్ సిరీస్‌తో దూసుకుపోతున్న హీరో రాగ్ మయూర్ మరో ఘనతను సాధించారు. సెన్సేషనల్ హీరో అయిపోదామని కాకుండా... పాత్రల ఎంపికలో జాగ్రత్తపడుతూ, నటనలో రాటుదేలుతూ ఒక్కో మెట్టు ఎక్కుతున్న రాగ్ తాజాగా మరో అడుగు ముందుకేసారు. సివరపల్లి సిరీస్‌లో నటనకు గాను ఇంటర్నేషనల్ ఐకానిక్ బెస్ట్ యాక్టర్ ఓటీటీ తెలుగు అవార్డ్ కోసం నామినేట్ అయ్యారు. ఈ విషయాన్ని ఆయన స్వయంగా ట్విటర్‌లో వెల్లడించారు. దీంతో ఆయనకు ఫ్యాన్స్ అభినందనలు తెలియజేశారు. నటనపై ఆసక్తితో ఉన్నత చదువును పక్కన బెట్టి మరీ హీరో రాణిస్తున్నారు. అద్భుతమైన నటనతో సినీ లవర్స్‌కు దగ్గరవుతున్నారు. సినిమానే తన ప్రాణం, ప్రేక్షకులే నా దేవుళ్లు.. ప్రేక్షకులు లిచ్చిన ప్రేమ, వారి రుణం ఎన్నటికీ తీర్చుకోలేను అంటున్న వాలెంటైన్స్ డే సందర్భంగా హీరో రాగ్‌మయూర్‌తో స్పెషల్ చిట్ చాట్ రెండో భాగం. (చివరిది) మీకోసం!



# 'కన్నప్ప' కోసం అక్షయ్ రెండుసార్లు నో చెప్పినా

ఈ వేసవిలో టాలీవుడ్ నుంచి రాబోతున్న ఏకైక భారీ చిత్రం.. కన్నప్ప. రాజా సాబ్, విశ్వంభర లాంటి పెద్ద సినిమాలు వేసవి బరి నుంచి తప్పుకున్నట్లు కనిపిస్తుండడంతో ప్రేక్షకుల దృష్టి 'కన్నప్ప' మీదికి మళ్లుతోంది. మామూలుగా మంచు విష్ణు సినిమా అంటే అంత హైప్ ఉండేది కాదు కానీ.. ఇందులో ప్రభాస్, మోహన్ లాల్, అక్షయ్ కుమార్ లాంటి బిగ్ స్టార్స్ నటిస్తుండడం.. ఏకంగా వంద కోట్లకు పైగా బడ్జెట్లో సినిమా తెరకెక్కడం.. క్లాసిక్ మూవీ అయిన 'భక్త కన్నప్ప'కు మోడర్న్ అడాప్షన్ కావడంతో దీనిపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రం కోసం విష్ణు ఇంతమంది పెద్ద స్టార్లను ఒప్పించడం విశేషమే. ఐతే మిగతా వాళ్ల సంగతేమో కానీ.. అక్షయ్ కుమార్‌ను శివుడి పాత్రకు ఒప్పించడానికి మాత్రం విష్ణు చాలానే కష్టపడ్డాడట. ఒక ఇంటర్వ్యూలో విష్ణు మాట్లాడుతూ.. అక్షయ్ 'కన్నప్ప'లో శివుడి పాత్రను రెండుసార్లు తిరస్కరించినట్లు వెల్లడించాడు. కానీ మూడో ప్రయత్నంలో ఒక పెద్ద డైరెక్టర్ ద్వారా రాయబారం నడిపి.. తన పాత్ర గురించి బలంగా చెప్పి ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. ఆ డైరెక్టర్ ఎవరన్నది విష్ణు వెల్లడించలేదు. ఈ తరానికి శివుడి పాత్ర గొప్పదనం గురించి చూపించడానికి మీరే సరైన వారని చెప్పి అక్షయ్‌ని ఒప్పించినట్లు విష్ణు తెలిపాడు. నిజానికి అక్షయ్ ఓకే కావడానికి ముందు ఈ సినిమాలో శివుడి పాత్రను ప్రభాస్ చేస్తాడని ముందు వార్తలు వచ్చాయి. ఐతే ప్రభాస్‌కు కథ చెప్పినపుడు తనకోసం శివుడి పాత్రనే దృష్టిలో ఉంచుకున్నప్పటికీ అతడికి వేరే పాత్ర నచ్చి తాను ఎంచుకున్నాడని విష్ణు గతంలో చెప్పాడు. ఆ పాత్ర గురించి సస్పెన్స్ ఇటీవలే వీడింది. రుద్ర అనే శివుడి దూత పాత్రను ప్రభాస్ ఇందులో పోషించిన సంగతి తెలిసిందే. ఏప్రిల్ 25న 'కన్నప్ప' ప్రేక్షకుల ముందుకు రానున్న సంగతి తెలిసిందే.

# భాగ్యశ్రీ బోర్సేకు కీర్తి 'కాంత' కనకం

హిందీలో చేసిన రెండు సినిమాల కంటే... తెలుగులో నటించిన ఒకే ఒక్క చిత్రం 'మిస్టర్ బచ్చన్'తో భాగ్యశ్రీ బోర్సే కు సూపర్ క్రేజ్ వచ్చింది. ఆ సినిమా ఫ్లాప్ అయ్యింది కానీ ఒక వేళ హిట్ అయిఉంటే... అమ్మడు ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్ అయిపోయి ఉండేది. అయినా... ఇప్పుడు కూడా భాగశ్రీ బోర్సే క్రేజ్ కు కొదవ లేదు. తొలి చిత్రం పరాజయం పాలైనా... భాగ్యశ్రీ చేసిన అందాల విందుకు ఫిదా అయిన దర్శక నిర్మాతలు కొన్ని అవకాశాలు ఇచ్చారు. నిజానికి 'మిస్టర్ బచ్చన్' పాటలను చూసి చాలామందికి భాగ్యశ్రీ బోర్సే మీద గురి కుదిరింది. తప్పకుండా శ్రీలీల తరహాలో ఆరేడు ఛాన్స్ లు వస్తాయని అనుకున్నారు. కానీ ఆమెకు కేవలం రెండే అవకాశాలు దక్కాయి. అయితే... అవి ప్రాధాన్యం ఉన్న సినిమాలు కావడం విశేషం. రామ్ పోతినేని సరసన అతని 22వ చిత్రంలో భాగ్యశ్రీ నాయికగా నటిస్తోంది. దీనిని మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. అలానే పాన్ ఇండియా మూవీ 'కాంత'లోనూ భాగశ్రీ బోర్స్ హీరోయిన్ గా చేస్తోంది. 'కాంత' సినిమాలో దుల్కన్ సల్మాన్ కథానాయకుడు. సెల్వమణి సెల్వరాజ్ దర్శకుడు. దీనిని రానా దగ్గుబాటి దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్గీస్ దీనిని నిర్మిస్తున్నారు. 1950 నాటి మద్రాస్ నేపథ్యంలో 'కాంత' సినిమా తెరకెక్కుతోంది. రామ్ మూవీలో మహాలక్ష్మిగా ట్రెడిషనల్ లుక్ లో కనిపించబోతున్న భాగ్యశ్రీ బోర్సే... 'కాంత'లో అంతకు మించిన సంప్రదాయ బద్ధమైన పాత్రను చేస్తోంది. వాలెంటైన్స్ డే సందర్భంగా ఆమె ఫస్ట్ లుక్ పోస్టర్ ను మేకర్స్ విడుదల చేశారు. ఈ రెండు సినిమాలు విడుదలైన మంచి ఆదరణ పొందితే... తెలుగులోనే కాదు దక్షిణాదిలోనూ భాగ్యశ్రీ బోర్సేను ఇక ఆపేవారు ఉండరు. రామ్ సినిమా మాట ఎలా ఉన్నా, 'కాంత' మూవీతో ఆమెకు కీర్తి, కనకం బాగానే దక్కుతాయనని టాలీవుడ్ టాక్. చూడాలి మరి అమ్మడి అదృష్టం ఎలా రాసి ఉందో!!




# ఆ 'డార్క్ నైట్' పూర్ణ విషయంలో ఏం జరిగింది



హీరోయిన్ పూర్ణ ఇప్పుడు వెండితెర కంటే బుల్లితెరకే ఎక్కువ ప్రాధాన్యమిస్తోంది. పలు టీవీ షోస్ లో సందడి చేస్తోంది. పెళ్ళి చేసుకుని పిల్లాడికి కూడా జన్మినిచ్చిన పూర్ణ గత యేడాది మహేశ్ బాబు నటించిన'గుంటూరు కారం' మూవీలోని ఓ సాంగ్ లో మెరుపులా మెరిసింది. ఇదిలా ఉంటే పూర్ణ నటించిన కొన్ని సినిమాలు ఇప్పటికీ సెట్స్ మీద ఉన్నాయి. అవి నిదానంగా జనం ముందుకు వస్తున్నాయి. అందులో ఒకటి 'డెవిల్' ఇది గత యేడాది ఫిబ్రవరిలో తమిళంలో విడుదలైంది. ఇప్పుడు దానిని 'డార్క్ నైట్' పేరుతో తెలుగులో రిలీజ్ చేయబోతున్నారు. పూర్ణ ప్రధాన పాత్ర పోషించిన ఈ మూవీలో ఆమె సరసన త్రిగుణ్ హీరోగా నటించాడు. ఆదిత్ అరుణ్ పేరుతో పలు చిత్రాలలో నటించిన త్రిగుణ్ ఎక్కువగా కాన్సెప్ట్ ఓరియంటెడ్ మూవీస్ కే ప్రాధాన్యం ఇస్తుంటాడు. ఇది కూడా అదే తరహాలో తెరకెక్కిన హారర్ మూవీ. విధార్థ్, సుభాశ్రీ రాయగురు ఇతర ప్రధాన పాత్రలు పోషించిన ఈ సినిమాను పటోళ్ళ వెంకట రెడ్డి సమర్పణలో సురేశ్ రెడ్డి కొవ్వూరి తెలుగువారి ముందుకు తీసుకొస్తున్నారు. ఈ ఎమోషనల్ థ్రిల్లర్ ను జి.ఆర్. ఆదిత్య డైరెక్ట్ చేశాడు. తొలికాపీ సిద్ధమైన 'డార్క్ నైట్' మూవీ టీజర్ ను తాజాగా ప్రముఖ దర్శకుడు వి.వి. వినాయక్ విడుదల చేశారు. ఈ సినిమాలోని పాటలను సోనీ మ్యూజిక్ సంస్థ రిలీజ్ చేస్తోంది. టీజర్ రిలీజ్ సందర్భంగా నిర్మాత సురేశ్ రెడ్డి మాట్లాడుతూ, "తెలుగులో వచ్చిన 'అవును, అవును -2' చిత్రాలలో పూర్ణ అద్భుతమైన నటన కనబర్చింది. ఈ సినిమాలో కూడా ఆమె నటన హైలైట్ గా ఉంటుంది. ఈ ఎమోషనల్ థ్రిల్లర్ ను తమిళ రచయిత, దర్శకుడు జి.ఆర్. ఆదిత్య చాలా బాగా తెరకెక్కించారు. నాలుగు ప్రధాన పాత్రల చుట్టూ ఈ కథ సాగుతుంది. తెలుగువారికి ఈ సినిమా తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉంది. మార్చి నెల ద్వితీయార్థంలో ఈ సినిమాను విడుదల చేయబోతున్నాం" అని అన్నారు.

Vaasthava Nestham Telugu daily: Printed, Published Edited and Owned by: SYED QAMAR, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin Code: 504307, Printed at AR printers, Village: Adegonv ( K ), MDL: Ichoda, Dist: Adilabad, State: Telangana, Pin code: 504307, TITLE CODE: TELMUL/2023/85744, EDITOR: SYED QAMAR Contact Number: 8099779988, Email: vntelugudaily@gmail.com, vaasthavanestham.com